

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 29 | గురువారం 29 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3

## భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు

వాగులో భక్తుల పుణ్య స్నానాలు



2లో



# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

## మొత్తం 35 అంశాలపై చర్చ

ఏపీ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్దతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది.

- పిపిపి మోడల్‌లో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ
- టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల రుణ గ్యారెంటీ
- అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం
- డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం
- టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ
- అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్లు
- అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్

2లో

## లీడ్ బ్యాక్‌ను పట్టించుకోని పైలట్



### ల్యాండింగ్ క్లీయరెన్స్ సందర్భంలో వాడే పదం

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బుధవారం ఉదయం బారామతిలో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆయనతో పాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఉదయం 8.46 గంటలకు రన్‌వేకు 100 అడుగుల దూరంలో విమానం ప్రమాదానికి గురైనట్లు సీసీటీవీ దృశ్యాలను బట్టి వెల్లడైంది. దానికి 12 నిమిషాల ముందు ఏడీఎస్-బీ రేడియో సిగ్నళ్లను ప్రసారం చేయడం నిలిపివేసింది. వీటి ద్వారా ఎప్పటికప్పుడు విమానం లొకేషన్, వేగం తెలుస్తుంది. ఈ ఘటన గురించిన వివరాలను వెల్లడిస్తున్న సమయంలో పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు 'రీడ్‌బ్యాక్' అనే పదం వాడారు.



2లో

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ రాజ్యం



### శాంతిభద్రతలు కుప్పకూలాయి

2లో

### బరితెగింపులకు అడ్డుకట్ట లేకుండా పోయింది

### రైల్వేకోడూరు ఎమ్మెల్యే వ్యవహారంపై జగన్ ఆగ్రహం

### ఇలాంటి ఘటనలు సాగుతున్న చర్యలు లేవంటూ విమర్శలు

రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయని, ఆంధ్రప్రదేశ్ జంగిల్‌రాజ్‌గా మారిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు, మనం ఏ సమాజంలో ఉన్నామో అర్థం కావడం లేదన్నారు. బరితెగింపునకు అడ్డుకట్ట లేకుండా పోయింది. విచ్చలవిడితనం ఊహించని స్థాయికి చేరింది అంటూ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు, ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ఏ స్థాయికి దిగజారారో అర్థం

## పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్‌గా అభివృద్ధి

పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు

కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన డిప్యూటీ సీఎం పవన్

2లో



## వెలిగొండ పూర్తి కాకుండానే ప్రారంభం

పోలీస్ పహారా మధ్య జగన్ ప్రారంభోత్సవం

వైకాపా విమర్శలపై పవర్ పాయింటు ప్రజెంటేషన్

ఆధారాలతో సహా వివరించిన మంత్రి నిమ్మల

2లో





2లో

# నాగబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన టీడీపీ

ఎచ్చెర్ల నియోజకవర్గ అభివృద్ధి, అధికారిక కార్యక్రమాలపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్ర బాబుకు ఇకపై ఆ ప్రాంతంలో ప్రత్యేక ప్రోటోకాల్ వర్తించనుందని పేర్కొంది. దీనికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్సీలకు తమకు నచ్చిన నియోజకవర్గాన్ని ఎంచుకునే వెసులుబాటును ఉండటంతో నాగేంద్ర బాబు ఎచ్చెర్లను ఎంపిక చేసుకున్నారు. అంతేకాదు వచ్చే ఎన్నికల్లో ఆ నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేసేందుకు టికెట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా నాగేంద్ర బాబు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం వెనుక కొన్ని ఆసక్తికరమైన మలుపులు ఉన్నాయి. 2019, 2024 ఎన్నికల సమయంలో ఆయన నియోజకవర్గాల మార్పు, పోటీకి దూరంగా ఉండటంపై చర్చలు నడిచాయి. 2019 ఎంపీ ఎన్నికల్లో నాగబాబు తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం లోక్‌సభ స్థానం నుండి జనసేన పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల సమయంలో కూడా నాగబాబు మళ్లీ ఎంపీగా పోటీ చేస్తారని అందరూ అనుకున్నారు. ముందుగా ఆయన అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలనుకున్నారు. అక్కడ పర్యటనలు కూడా చేశారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పొత్తుల వల్ల సమీకరణాలు మారిపోయాయి. అనకాపల్లి స్థానాన్ని బీజేపీ నుంచి సీఎం రమేష్‌కు కేటాయించాల్సి వచ్చింది. ఇక 2025 మార్చిలో ఆయన ఎమ్మెల్యే కోటాలో కూటమి నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.

# జనసేన కాదు.. కామసేన

- జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వీడియో లీక్‌పై రోజా తీవ్ర ఆగ్రహం
- ఇది జనసేన కాదు, కామాంధుల సేన అంటూ తీవ్ర విమర్శలు
- నగరిలో వైసీపీ నేతలతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన
- పవన్, చంద్రబాబు, హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- మహిళల భద్రతలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ

2లో



జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు సంబంధించిన రాసలీలల వీడియో వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది జనసేన కాదని, మహిళల జీవితాలతో ఆడుకుంటున్న 'కామసేన' అని ఆమె తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే శ్రీధర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఆమె సొంత నియోజకవర్గమైన నగరిలో వైసీపీ శ్రేణులతో

# రాష్ట్రంలో సమీకృత రిజిస్ట్రార్ కార్యాలయాలు

## పటాన్‌చెరులో మంత్రుల శంకుస్థాపన



2లో

# అమిత్ షాతో పవన్ భేటీ

## పలు కీలక అంశాలపై చర్చ

2లో



# ఏపీ కేబినేట్ కీలక నిర్ణయాలు

నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన విషయాన్ని అధికారులు కేబినెట్‌కు తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తితిదే లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కూడా మంత్రివర్గ భేటీలో చర్చ జరిగింది.సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన తర్వాత.. దానిపై స్పందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు. ప్రధానంగా పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీపై చర్చించారు. పలమనేరులో లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు భూ బదిలీ ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు ఆమోదం. డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం ఇచ్చింది. అమరావతి పరిధిలోని వీధిపోటు భూములు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లకు ఆమోదం ఇచ్చారు. అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. తితిదే పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం ఇచ్చింది. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయింపులకు ఆమోదం లభించింది. పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం ఇచ్చారు. ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమోదం ఇచచ్చింది. తిరుపతి, విశాఖపట్నం శిల్పారామం ప్రాజెక్టుల కోసం గార్డెన్‌సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌కు జారీ చేసిన అనుమతులను రద్దు చేసి, కొత్తగా బిడ్‌లను ఆహ్వానించాలని మంత్రివర్గ నిర్ణయంపీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం, వినోద జోన్ అభివృద్ధికి ఆమోదం ఇచ్చింది. ఇకపోతే నెయ్యి కల్తీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై కేబినెట్ మీటింగ్ లో మంత్రులు పలు విషయాలను సీఎంకు వివరించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన బ్యాంకు అకౌంట్ లో రూ.4.50 కోట్లు జమ అయ్యాయని మంత్రులు అన్నారు. అధికారులు కూడా సీఎంకు పలు విషయాలను వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందనేది యదార్థమని అధికారులు తెలిపారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీకి పాల సేకరణ సామర్థ్యం లేదని అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో కల్తీ నెయ్యికి సంబంధించి మంత్రులు మరికొన్ని విషయాలను సీఎం వద్ద ప్రస్తావించారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీలు కొన్ని రసాయనాలు మిశ్రమం ఉపయోగించి నెయ్యి తయారు చేశారని మంత్రులు వెల్లడించారు. వైసీపీ హయాంలో తప్పు చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం మీద నెట్టే ప్రయత్నం చేశారని మంత్రులు అన్నారు. సిట్ నివేదిక వచ్చిన తరువాత మాట్లాడుదామని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వైసీపీ నేరప్రవృత్తి అలానే ఉంటుందని, కోడి కత్తి, బాబాయి గొడ్డలి, గులక రాయి కేసులు ఎలా చేశారో మీరు చూశారు కదా? అని సీఎం అన్నారు.

# జనసేన కాదు.. కామసేన

కలిసి భారీ నిరసన చేపట్టారు.ఈ ఆందోళనలో భాగంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల వైసీపీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్ప తదితరులతో కలిసి రోజా ఏజేఎస్ కళ్యాణ మండపం నుంచి ఓం శక్తి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికార మదంతో ఒక మహిళా ఉద్యోగిని బెదిరించి, ఆమె జీవితాన్ని నాశనం చేసిన కీచక ఎమ్మెల్యేను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు.

**పవన్, చంద్రబాబు, హోంమంత్రిపై తీవ్ర విమర్శలు** ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఆడవాళ్లకు అన్యాయం చేస్తే రోమాలు పీకేస్తా, చర్మం ఒలుస్తా అని ఊగిపోయే పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎక్కడ? ఏం చేస్తున్నారు?" అని సూటిగా ప్రశ్నించారు. "గతంలో జానీ మాస్టర్, కిరణ్ రాయల్, వినూత్న వంటి వారు తప్పు చేసినప్పుడే కఠిన చర్యలు తీసుకుని ఉంటే, ఈరోజు మీ ఎమ్మెల్యే శ్రీధర్ ఇంతటి దుశ్చర్యకు పాల్పడేవాడా?" అని నిలదీశారు. వీడియోలో ఆధారాలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, త్రీ-మెన్ కమిటీ వేసి కాలయాపన చేయడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు ఇచ్చే ప్యాకేజీలు, స్పెషల్ ఫ్లైట్ల కోసమే పవన్ రాష్ట్రానికి వస్తారని, ప్రజల కష్టాలను పట్టించుకోరని ఆరోపించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనితపైనా రోజా విమర్శల వర్షం కురిపించారు. మహిళా హోంమంత్రి ఉన్నప్పటికీ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, తన సొంత జిల్లా విశాఖలో డ్రగ్స్, గంజాయిని అరికట్టలేని మంత్రి రాష్ట్రాన్ని ఏం కాపాడతారని ఎద్దేవా చేశారు. గతంలో కాల్ మనీ సెక్స్ రాకెట్ అయినా, ఇప్పుడు సొంత పార్టీ, మిత్రపక్ష ఎమ్మెల్యేల అరాచకాలైనా మహిళలను కాపాడటంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని, ఆయనో 'చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, హోంమంత్రి అనిత తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని రోజా డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళల ఆత్మగౌరవానికి రక్షణ లేదనడానికి ఈ ఘటనే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. వైసీపీ ఆందోళనతో నగరిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ రాజ్యం

కావడం లేదని విమర్శించారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన మహిళను బెదిరించి, భయపెట్టాడని వైఎస్ జగన్ ఆరోపించారు. అలాగే ఆముదాలవలస ఎమ్మెల్యే వేధింపులు భరించలేక ఒక మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, సత్యవేడు ఎమ్మెల్యే మహిళపై అత్యాచారం చేసి అధికార బలంతో కేసును క్లోజ్ చేయించుకున్నారని జగన్ పేర్కొన్నారు. మంత్రి సంధ్యారాణి పీఏపై ఫిర్యాదు చేసిన బాధిత మహిళను అరెస్టు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. మరో మంత్రి వాసంశెట్టి సుభాష్ రికార్డింగ్ డ్యాన్సుల వ్యవహారాన్నీ ఆయన ప్రస్తావించారు. ఇక, చంద్రబాబు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తయ్యాయని, మూడు బ్జడెట్లు పెట్టినా ప్రజలకు ఒక్క మంచిపని కూడా జరగలేదని జగన్ విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ప్రతి హామీని అమలు చేశామని గుర్తుచేశారు. కోవిడ్ వంటి సంక్షోభంలోనూ ఏ పథకాన్నీ నిలిపివేయలేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ రద్దయ్యాయని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అబద్ధాలని తేలిపోయాయని విమర్శించారు. గ్యాస్ సిలిండర్ల నుంచీ మద్యం వరకు ప్రతి రంగంలోనూ మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు మాత్రమే చేశామని, అందులో రూ.2.73 లక్షల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళ్లాయని జగన్ తెలిపారు. కానీ చంద్రబాబు రెండేళ్లలోనే రూ.3 లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో చెప్పాలని ప్రశ్నించారు. దోచుకో,పంచుకో,తిను' అన్న విధానమే ప్రస్తుతం నడుస్తోందని ఆరోపించారు జగన్.. ఇసుక, మద్యం, ఖనిజాల రంగాల్లో విస్తృత అవినీతి జరుగుతోందని, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం చంద్రబాబు మరియు ఆయన అనుచరుల జేబుల్లోకి వెళ్తోందన్నారు. బెల్టుషాపులు, మద్యం షాపులు అధికార పార్టీ నేతల ఆధీనంలో ఉన్నాయని విమర్శించారు జగన్.. గత ఎనిమిది త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు చదువులు మానేస్తున్నారని, వసతి దీవెన నిధులు విడుదల కాలేదన్నారు. గోరుముద్ద పథకంలో నాణ్యత లోపించడంతో హాస్టళ్లలో కల్తీ ఆహారం వల్ల ప్రాణాలు పోతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా నిర్వీర్యమైందని, రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, యూరియా కూడా అందుబాటులో లేదన్నారు. రాబోయే కాలంలో ప్రజల మధ్యే ఉంటూ 150 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపడతానని జగన్ ప్రకటించారు. గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తామని, జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఈసారి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఫుట్‌బాల్ తన్నినట్టు తంతారు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

# రీడ్ బ్యాక్‌ను పట్టించుకోని పైలట్

ల్యాండింగ్ క్లియరెన్స్ సమయంలో పైలట్లు రీడ్‌బ్యాక్ చేస్తుంటారు. రీడ్‌బ్యాక్ అనేది ఒక ప్రొటోకాల్.. అందులో సందేశం ఏమీ ఉండదు. అయితే ల్యాండింగ్‌కు సంబంధించి అధికారిక అనుమతిని పొందే సమయంలో దీనిని వాడతారు. రీడ్‌బ్యాక్ అంటే ఒక సందేశాన్ని మళ్లీ చదవడమే. అంటే ఎయిర్‌క్రాఫ్ట్ సిబ్బంది, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ మధ్య సమన్వయ లోపం లేదని ఇది నిర్ధారిస్తుంది. ల్యాండింగ్ అవుతున్నప్పుడు ఈ రీడ్‌బ్యాక్ చాలా కీలకం. ఏ రన్‌వేను ఉపయోగించాలి..వాతావరణం ఎలా ఉంది.. విమానం వేగం,ఎత్తు మార్చుకున్నప్పుడు.. విమానం ల్యాండ్ అయ్యే ప్రాంతంలో ట్రాఫిక్ ఎలా ఉందనే విషయాలపై పైలట్, ఏటీసీ మధ్య కమ్యూనికేషన్‌కు ఇది ఉపయోగపడుతుంది. అయితే తాజా ఘటనలో లియర్‌జెట్ పైలట్ శాంభవి పాఠక్.. ఈ రీడ్‌బ్యాక్ ఇవ్వలేదు. రన్‌వే కనిపిస్తుందా? లేదా అని పైలట్లను బారామతి ఏటీసీ అధికారులు అడిగారని, కనిపించడం లేదనే సమాధానం వచ్చిందన్నారు. దాంతో విమానం గాల్లో కొంతసేపు చక్కర్లు కొట్టినట్లు కేంద్ర మంత్రి వివరించారు. రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే సమయంలో రన్‌వే కనిపిస్తుందా? అని ఏటీసీ అడిగినప్పుడు పైలట్లు సానుకూలంగా స్పందించారని తెలిసిందన్నారు. దీంతో ల్యాండింగ్ కోసం ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చిందని.. ఆ వెంటనే విమానం కూలిపోయిందన్నారు. శాంభవి.. న్యూజిలాండ్ ఇంటర్నేషనల్ కమర్షియల్ పైలట్ అకాడమీలో కమర్షియల్ పైలట్ శిక్షణ తీసుకుని లైసెన్స్ పొందారు. ఆ తర్వాత భారత్‌కు వచ్చి డీజీసీఏ నుంచి కమర్షియల్ పైలట్ లైసెన్స్‌తో పాటు ఫ్రోజెన్ ఎయిర్‌లైన్ ట్రాన్స్‌పోర్ట్ పైలట్ లైసెన్స్ కూడా పొందారు. కొత్త పైలట్లకు శిక్షణ ఇచ్చేలా అసిస్టెంట్ ఫ్లైట్ ఇన్‌స్ట్రక్టర్‌గానూ పనిచేశారు. 2022 ఆగస్టు నుంచి వీఎస్‌ఆర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఫుల్ టైమ్ ఫస్ట్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్‌గా అభివృద్ధి

ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో సామర్లకోట – ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక – 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ మరికొంత మంది కేంద్రమంత్రులతో భేటీ అవనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో డిప్యూటీ సీఎం భేటీ అవనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో సమీకృత రిజిస్ట్రార్ కార్యాలయాలు

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం కర్దనూరులో నూతనంగా నిర్మించనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకట స్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భూమి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధరణి వ్యవస్థను మార్చి.. భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని.. సామాన్య ప్రజలకు ఒక చుట్టం లాంటిదిగా భూ భారతిని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో కోట్లాది రూపాయలు ఫీజులు చెల్లించే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని వివరించారు. అంతేకాకుండా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పటాన్‌చెరు ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోసం 3 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి అదనపు భారం పడకుండా సీఎస్‌ఆర్ ఫండ్ ద్వారా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. నిర్మాణ పనులను రాజ్ పుష్ప సంస్థకు అప్పగించినట్లు వివరించారు. రాబోయే 6 నెలల్లో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో అన్ని సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. పెద్దపల్లిలోనూ రాజ్ పుష్ప సంస్థ.. భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ భవనాల మెయింటెనెన్స్‌ను ఐదేళ్ల పాటు సంబంధిత సంస్థలకే అప్పగించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 ఏజెన్సీలను ఎంపిక చేసి ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తున్నట్లు వెల్లడించారు. ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ֶ÷వ్ స్టార్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. మ్యారేజ్ హాల్స్, చంటి పిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉండనున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు లేకుండా భూధార్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఒకే ఎ÷-లాట్‌ఫాం ద్వారా భూమి సరిహద్దులు, వివరాలు అందుబాటులో ఉండనున్నాయని అన్నారు. నిషేధిత భూముల విషయంలో అనేక వివాదాలు ఉన్నాయని, ఈ సమస్యల పరిష్కారానికి రెండు నెలల్లో కొత్త యాప్‌ను తీసుకువస్తున్నట్లు తెలిపారు. భూధార్ కార్డు.. భూమి సంబంధిత అన్ని సమస్యలకు సంపూర్ణ పరిష్కారం అని, దీని ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉండవని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు నిర్మలా జగ్గారెడ్డి, ఫహీంలు పాల్గొన్నారు.

## భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడం అనవాయితీ గా వస్తుంది.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జంపన్న వాగులో ఇసుకతో వన దేవతల ప్రతిమలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయ పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శివ సత్తుల పునకాలతో జంపన్న వాగులో 'పదివేల దండలే తల్లి అబ్బిస్సా అంటూ సమ్మక్క తల్లికి పబ్బతి పడుతూ పుణ్య స్నానాల ఆచరించి వన దేవతలకు ఓడి బియ్యం బంగారం సమర్పించి తమ మొక్కలను చెల్లించి తమ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఇంటి ఇలవేల్పుగా ఆరాధిస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిఎం ప్రచారం
## 3 నుంచి ప్రచారంలోకి రేవంత్ రెడ్డి



తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. బుధవారం నుంచి నామినేషన్ల పర్వంకూడా మొదలయ్యింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

# అమిత్ షాతో పవన్ భేటీ

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను పవన్ కలిశారు. పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణమని.. అమృత్ స్కీం కింద మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని విన్నవించారు. సేతు బంధన్ పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పీఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇది 2030 జాతీయ రైలు ప్రణాళికకు అనుగుణంగా లెవల్ క్రాసింగులు తొలగించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు సహకరిస్తుందని తెలిపారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి పవన్ చర్చించారు. అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినందుకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా కీలక వివరాలను వెల్లడించారు. కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌ను కలిసినట్లు పేర్కొంటూ, రాష్ట్రంలోని పలు ముఖ్యమైన రైల్వే ప్రాజెక్టులపై చర్చించినట్లు తెలిపారు.మరో కీలక సమావేశం గురించి కూడా పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో వెల్లడించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఆయన నివాసంలో సమావేశం జరిగిందని తెలిపారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న సమస్యలు, ప్రజలకు పరిపాలనకు సంబంధించిన అనేక ముఖ్యమైన అంశాలపై సమగ్రంగా చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉప్పాడ సముద్ర రక్షణ గోడకు సంబంధించిన ప్రతిపాదనను జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సాంకేతిక సలహా కమిటీ ముందు సమర్పించేందుకు కాకినాడ జిల్లా పరిపాలనకు అవకాశం కల్పించినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు పవన్ కళ్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అజిత్ పవార్ మృతికి పలువురు సంతాపం
## కెసిఆర్, సీతక్క, కెటిఆర్ తదితరుల దిగ్భ్రాంతి

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నాయకుడు అజిత్ పవార్ మృతిపట్ల ప్రధాని మోదీ సహా కేంద్రమంత్రులు, ప్రముఖ నేతలు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, మంత్రి సీతక్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి కేటీఆర్ తదితరులు పవార్ మృతికి సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అజిత్ పవార్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. రైతు ఉద్యమ నేతగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి, మహారాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ రాజకీయ నేతగా ఎదిగి, పలు హోదాల్లో పనిచేసిన పవార్ మరణం ఆ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అజిత్ పవార్ అకాల మరణం పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఆయన మరణం మహారాష్ట్ర రాజకీయాలకు, ప్రజా జీవితానికి తీరని నష్టమని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ విషాద సమయంలో పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతి తెలిపారామె. వారి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని మంత్రి సీతక్క భగవంతుణ్ని ప్రార్థించారు. అజిత్ పవార్ చనిపోవడం పట్ల టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్(÷ఖఅఅ అఠతి।÷బి ఓజీఠ।బఠ ఐబీపజీస ఉనీబీట) తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్లో గొప్ప నాయకుడిగా ఎదిగిన వ్యక్తి అజిత్ పవార్ అని, ఆయన మరణం రాష్ట్ర రాజకీయాల్లో తీరని లోటు అని అన్నారు. అజిత్ మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అజిత్ పవార్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్(ఈనీసప।స ఓతినితిబబి।స ఐ÷ఖీ) సంతాపం తెలియజేశారు. అజిత్ పవార్ మరణ వార్త విని షాక్‌కు గురైనట్లు తెలిపారు. అజిత్ పవార్ మృతి ఆ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి కేటీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రైల్వే కనెక్టివిటీపై బాబు సమీక్ష

రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేపట్టారు. రాష్ట్రంలోని వివిధ పోర్టుల నుంచి రైల్ కనెక్టివిటీ, తెలంగాణ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి రవాణాపై సమీక్షలో చర్చించారు. రాయలసీమ ప్రాంతాల నుంచి కోస్తాంధ్రలోని వివిధ ప్రాంతాలకు కనెక్టివిటీపై సమావేశంలో చర్చించారు. విశాఖ, విజయవాడ, గుంతకల్, గుంటూరు, రేణిగుంట తదితర రైల్వే జంక్షన్లలో రద్దీ తగ్గించే అంశంపైనా సమీక్ష నిర్వహించారు.

# వెలిగొండ పూర్తి కాకుండానే ప్రారంభం

వెలిగొండ పనులు పూర్తి కాకుండానే అప్పట్లో జగన్ ప్రారంభించారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలీసుల పహారా మధ్య జాతికి అంకితం చేశారన్నారు. నిర్వాసితులను అడ్డుకుని మరీ వెలిగొండను జగన్ ప్రారంభించారని తెలిపారు. అప్పటి పరిస్థితులు చూసిన ఎవరికైనా వెలిగొండ పూర్తి కాలేదని అర్థమైందన్నారు. ఈ ఏడాదిలోగా వెలిగొండ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టులో ప్రస్తుతం జరుగుతున్న పనులపై మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్ ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైకాపా నేతలు కామెంట్లు చేస్తున్నారు. ప్రాజెక్టులో ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగులో ఉన్నాయి. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో మంత్రి వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టుపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి సాక్ష్యాలతో సహా కౌంటర్ ఇచ్చారు బుధవారం మీడియాతో మాట్లాడిన మంత్రి.. వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటికీ జరుగుతున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్ మోహన్ రెడ్డి ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైసీపీ చేస్తున్న విమర్శలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో నిమ్మల వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే పరదాల మాటున జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు వెలిగొండను జాతికి అంకితం చేసినట్టు డ్రామాలాడారని విమర్శలు గుప్పించారు. జాతికి అంకితం పేరుతో ప్రకాశం జిల్లా ప్రజలను జగన్ మోసం చేశారన్నారు. క్రెడిబిలిటీ కోల్పోయిన జగన్ మోహన్ రెడ్డి క్రెడిట్ చోరీ గురించి మాట్లాడుతున్నారంటూ విరుచుకుపడ్డారు. వెలిగొండతో పాటు ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులపై దమ్ముంటే అసెంబ్లీలో చర్చించాలని జగన్మోహన్ రెడ్డికి సవాల్ విసిరారు మంత్రి నిమ్మల. టన్నెల్ ఏర్పాటు, హెడ్ రెగ్యులేటర్లు, ఫీడర్ కెనాల్ వంటి పనులు ఇంకా జరుగుతున్నాయని, ఇవన్నీ పూర్తి అయితేనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయినట్టు భావించాలని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## అజిత్ పవార్ మృతికి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎంతో ఖ్యాతి గడించారని కీర్తించారు. అజిత్ పవార్ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి, రాజకీయాల్లో రాణిస్తూ.. డిప్యూటీ సీఎం స్థాయికి అజిత్ పవార్ ఎదిగారని కీర్తించారు. మహారాష్ట్రకు సుదీర్ఘకాలం డిప్యూటీ సీఎంగా పనిచేశారని కొనియాడారు. మహారాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతంపై పట్టు సాధించి.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించారని తెలిసి చాలా బాధపడుతున్నానని అన్నారు. పవార్ లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు. ఈ మేరకు

# జిల్లాలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు సమిష్టి కృషి చేయాలి





## 9వేల విద్యార్థులు తిరిగి బడికి బాల్యవివాహం వద్దని చెప్పండి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నంది పత్రిక.....రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెంచేందుకు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశించారు..బుధవారం గోనెగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి, మంచి మార్కులు సాధించాలని ప్రోత్సహించారు. ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం సాయంత్రం వేళల్లో గంట లేదా గంటన్నర పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల మార్కులను క్రమం తప్పకుండా యాప్‌లో అప్‌లోడ్ చేసేలా తీసుకోవాలన్నారు.

అనంతరం కలెక్టర్ వంట గదిని పరిశీలిస్తూ కూరగాయల నాణ్యత సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు..వంట సిబ్బందిని మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.పాఠశాలలో పారిశుధ్యం నిర్వహణ, టాయిలెట్ మెయింటెనెన్స్ , మిడ్ డే మిల్స్ సక్రమంగా ఉండాలన్నారు. తల్లి తండ్రులు పెళ్లి చేసుకోమని వత్తిడి చేస్తే బాల్య వివాహం వద్దని చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ..పాఠశాలలో టాయిలెట్ల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, త్వరితగతిన మరమ్మతుల పనులు చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో వలస వెళ్ళిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం జరిగిందన్నారు..గత సంవత్సరాల ఫలితాలను సబ్జెక్ట్ వారీగా విశ్లేషించి తక్కువ ఉత్తీర్ణత శాతం ఉన్న విషయాలపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లాలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు సమిష్టి కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డి ఈ ఓ సుధాకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారిని ప్రసూన, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యానికి పునాదులు వేస్తేనే డ్రగ్స్ సమస్యకు నిజమైన పరిష్కారం

-సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణు గోపాల్




కర్నూలు నంది పత్రిక....... ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ' మాదక ద్రవ్యాలు – దుష్పరిణామాలు' అనే అంశం పై జరిగిన అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణు గోపాల్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో అనేక సవాళు ,, ఒత్తిళ్లను ఎదుర్కొంటాడని,తాత్కాలిక ఉపశమనం కోసం చాలామంది డ్రగ్స్‌లకు ఆశ్రయం తీసుకుంటున్నారని అన్నారు. స్నేహితుల ఒత్తిడి, సులభంగా దొరికే మాదక ద్రవ్యాలు, వంటివి యువతను వ్యసనాల వైపు మళ్లిస్తున్నాయని తెలిపారు.విద్యార్థులు ఇష్టమైన ఆటలు, కళల్లో రోజూ సమయం గడపడం వల్ల నైపుణ్యాలు, అభినివేశం పెరుగుతాయని, ఇది సృజనాత్మక సంతృప్తిని కలిగించి, వ్యసనాల వైపు మళ్లే అవకాశాన్ని తగ్గిస్తుందన్నారు.ఆటలతో పాటు దినపత్రికల చదవడం, సామాజిక అంశాల చర్చలను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. మాదక నిరోధక చర్యలతో మానసిక ఆరోగ్యానికి పునాదులు వేస్తేనే డ్రగ్స్ సమస్యకు నిజమైన పరిష్కారం వస్తుందన్నారు.రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజా రావు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, మొబైల్ లో తెలియని లింక్ లపై క్లిక్ చేయరాదాని, అలాగే ఏపీకే యాప్ లను డౌన్లోడ్ చేసుకోకూడదని తెలిపారు. పొరపాటున సైబర్ నేరాలకు గురైతే 24 గంటల లోపు 1930 కు కాల్ చేసి పిర్యాదు చేయాలన్నారు.మహిళా పోలీస్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీసింగ్ కు పాల్పడరాదని పిలుపు నిచ్చారు. శక్తి యాప్ పైన, టోల్ ఫ్రీ నెంబర్ 112 పైన అవగాహన కల్పించారు.ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ యన్. డి. పి. యస్. చట్టం పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలపై సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, ఈగల్ సిబ్బంది, దిశ మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది,




# 4 లేబర్ కోడ్లతో జర్నలిస్టుల హక్కులకు ముప్పు..!

## - ఉద్యోగ భద్రత, వేతన రక్షణలు దెబ్బతినే ప్రమాదం

కర్నూలు నంది పత్రిక..... దేశంలో కార్మిక చట్టాలను సరళీకరించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు జర్నలిస్టుల హక్కులకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, ఐజేయు జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ. ఎన్.రాజు అన్నారు. ఫిబ్రవరి 12 న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోరుతూ.. నగరంలోని ఎస్ టి యు భవన్ లో చేపట్టిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో వేతన కోడ్, సామాజిక భద్రత కోడ్, ఉద్యోగ భద్రత మరియు సేవా పరిస్థితుల కోడ్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ అనే నాలుగు చట్టాలను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కోడ్ల అమలుతో 1955 వర్కింగ్ జర్నలిస్ట్ చట్టం నిర్వీర్యం అయ్యే పరిస్థితి నెలకొనిందని జర్నలిస్టులు చెబుతున్నారు. ప్రత్యేకంగా జర్నలిస్టులకు ఉన్న వేతన భద్రత, పని గంటల పరిమితి, ఉద్యోగ రక్షణ వంటి అంశాలు బలహీనపడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. మజితియా వేజ్ బోర్డు వంటి వ్యవస్థలు అమలుకాకపోవడం వల్ల, వేతనాలను యాజమాన్యమే నిర్ణయించే అవకాశం పెరుగుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. అలాగే కాంట్రాక్ట్, ఫ్రీలాన్స్, స్ట్రింగర్ జర్నలిస్టులకు సామాజిక భద్రత స్పష్టంగా లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది.ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ ద్వారా సమ్మె హక్కుపై ఆంక్షలు, యూనియన్ కార్యకలాపాలపై నియంత్రణ పెరగడం వల్ల జర్నలిస్టుల స్వరం నలిగిపోతుందన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక చట్టాన్ని కొనసాగించాలని, లేబర్ కోడ్లలో మీడియా రంగానికి ప్రత్యేక రక్షణలు కల్పించాలని డిమాండ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఇంతియాజ్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.




## గ్రూప్ 2 సాధించిన ఆర్ఎస్సై ని అభినందించిన.... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



కర్నూలు నంది పత్రిక..... పోలీసు శాఖలో రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (ఆర్ఎస్సై) గా మేడగమ్ సురేష్ రెడ్డి విధులు నిర్వహిస్తూ, ఇటీవల నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్ - 2 ఫలితాలలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపికైన సంధర్భంగా కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు ఎస్పీ ఆర్ఎస్సై ని అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...కఠినమైన విధి నిర్వహణతో పాటు పోటీ పరీక్షలలో విజయం సాధించడం ప్రశంసనీయమన్నారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ కూడా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ఈ విజయం ద్వారా నిరూపితమైందని పేర్కొన్నారు. ఇది ఇతర పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.భవిష్యత్తులో లక్ష్యమైన గ్రూప్ -1 ను కూడా ఇదే పట్టుదల, కృషితో సాధించాలని కర్నూలు ఎస్పీ ఆకాంక్షించారు.

**ఆర్ఎస్సై నేపథ్యం ...** ఎమ్. సురేష్ రెడ్డి 2015 లో ఆర్ఎస్సై గా పోలీసు శాఖలో చేరారు. బి.టెక్ పూర్తి చేశారు. అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం, బొందలదిన్నె గ్రామం కు చెందిన వ్యక్తి. తల్లిదండ్రులు - ఎమ్. వెంకట రామిరెడ్డి , ఎమ్. వెంకట సుబ్బమ్మ , వ్యవసాయ కుటుంబం. 2025 ఫిబ్రవరి 23 న నిర్వహించిన గ్రూప్ 2 ( హల్ టికెట్ -112003120 ) మెయిన్స్ పరీక్షలో మొత్తం 300 మార్కుల గాను 230 మార్కులు సాధించారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయం (సెక్రటెరియేట్) లో ాూూ ఉద్యోగం సాధించారు.

# లక్షల ఉద్యోగలు ఖాళీ.







## 17 నెలల ప్రభుత్వ నిర్లక్ష్యం ఎఐవైయఫ్ ఆగ్రహం. హామీల మాయ -పోరాటమే మార్గం ఛలో విజయవాడ. నిరుద్యోగి రణభేరి మోగాలి జనవరి 30 ఛలో విజయవాడకు యువత కదలాలి

బేతంచెర్ల జనవరి 28 ( నందిపత్రిక). బేతంచర్ల పట్టణంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల జనవరి 30న నిర్వహించనున్న ఛలో విజయవాడ నిరుద్యోగి రణభేరి కార్యక్రమాని విజయవంతం చేయాలని బుధవారం స్థానిక బేతంచెర్ల పట్టణములో సిపిఐ కార్యాలయంలో, ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల నాయకులు ఎల్లకృష్ణ,మధు, భాస్కర్ లు మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల సమస్యలు తీవ్రమవుతున్నాయని, వాటి పరిష్కారం కోరుతూ జనవరి 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో దాదాపు 3 లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడిచినా, ఇప్పటివరకు వాటి భర్తీపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, కేవలం ప్రకటనలకే పరిమిత మయ్యాయని అన్నారు .కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందని, ఉద్యోగాల బదులు పకోడీలు అమ్ముకోవాలని చెప్పడం అత్యంత దుర్మార్గమైన వ్యాఖ్యగా అభివర్ణించారు. ఎన్నికల ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానంగా మారిందన్నారు. అలాగే నెలకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి, వాలంటీర్లకు 10 వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తామని చెప్పి, ఇప్పుడు వాలంటీర్లను విధుల్లోకి కూడా తీసుకోకపోవడం ఘోరమైన మోసమని ఆరోపించారు.జూనియర్, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ అన్ని సమస్యల పరిష్కారం కోరుతూ నిరుద్యోగి రణభేరి ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చామని, రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొని తమ గళాన్ని ప్రభుత్వానికి వినిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్నా ఉదయ్ కుమార్ ,ఏఐవైఎఫ్ నాయకులు రామ్, దేవరాజు,గోపి,బాలు, ప్రదీప్, ఖదీర్, సుబ్బారాయుడు.తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బస్తిపాటి నాగరాజు పై వాల్మీకి సోదరులు ఆరోపణలు చేయడం సరికాదు.

బీ.సీ సంఘాల నాయకులు



కర్నూలు నంది పత్రిక... ఎంపీ బస్తిపాటి నాగరాజు పై వాల్మీకి సోదరులు ఆరోపణలు చేయడం సరికాదని బీసీ సంఘాల నాయకులు తెలిపారు...నగరంలోని ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం వారు మాట్లాడుతూ రెండు కుటుంబాల మధ్య చోటుచేసుకున్న సమస్యను ఎంపీ నాగరాజు కు ఆపాదించడం సరికాదన్నారు. బీసీలందరు కలసి కర్నూలు ఎంపిగా బస్తిపాటి నాగరాజును ఎన్నుకున్నారన్నారు.. కులమతాలకు అతీతంగా అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎంపీ పై విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని పార్లమెంట్ లో ఎంపీ నాగరాజు మాట్లాడారాని, ఆ విషయాన్ని గుర్తించుకోవాలన్నారు.. బీసీలందరు ఐక్యమత్యంగా ఉండాలని కోరుకునే వ్యక్తి నాగరాజు అని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ వాల్మీకి సంఘం నాయకులు పి.కోటకొండ రామాంజనేయులు, బోయ హుస్సేనయ్య బీ.సీ సంఘం నాయకులు పాల్గొన్నారు..

## నయీం కేసులో కీలక పరిణామం.. కోర్టులో ఈడీ ఛార్జిషీట్

ఏపీ, తెలంగాణలో సంచలనం సృష్టించిన గ్యాంగ్‌స్టర్ నయీం అక్రమాస్తుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక ముందడుగు వేసింది. మనీలాండరింగ్ ఆరోపణలపై హైదరాబాద్‌లోని రంగారెడ్డి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. మనీ లాండరింగ్ నివారణ చట్టం-2002 కింద దాఖలు చేసిన ఈ ఛార్జిషీట్‌ను పరిశీలించిన న్యాయస్థానం, విచారణకు స్వీకరించింది. ఈ కేసులో పాశం శ్రీనివాస్‌తో సహా మొత్తం 10 మందిపై ఈడీ అభియోగాలు మోపింది. నయీం గ్యాంగ్ బెదిరింపులు, బలవంతపు రిజిస్ట్రేషన్ల ద్వారా సంపాదించిన సుమారు రూ.11.30 కోట్ల విలువైన 91 ఆస్తులను 'ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్'గా గుర్తించింది. ఈ ఆస్తులను నయీం తన భార్య హసీనా బేగం, ఇతర కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్లపై బినామీలుగా రిజిస్టర్ చేసినట్లు దర్యాప్తులో నిర్ధారించింది. అనేకసార్లు నోటీసులు జారీ చేసినా నిందితులు విచారణకు హాజరుకాకపోవడం, ఆదాయపు పన్ను రిటర్న్లు (ఐటీఆర్) కూడా దాఖలు చేయకపోవడంతో ఈడీ కఠిన చర్యలకు ఉపక్రమించింది.

# అలంకారప్రాయంగా విద్యా కమిటీ చైర్మన్ లు

**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 28:** విద్యా కమిటీ చైర్మన్ ల పదవులు వారికి అలంకారప్రాయంగా మారాయి. పాఠశాల ల అభివృద్ధి విషయంలో పాలు పంచుకోవాల్సిన విద్యా కమిటీ చైర్మన్లు ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యారు. పాఠశాలలలో విద్యా అవకాశాలు మెరుగుపడేందుకుగాను వసతులు సమకూర్చుకునేందుకు గాను విద్యా కమిటీలు పాలు పంచుకుంటాయన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో విద్యా కమిటీలను నియమించింది. ఈ సాంప్రదాయం గత వైసిపి ప్రభుత్వం హయాంలో కూడా జరిగింది. 2024 ఆగస్టు నెలలో కూటమి ప్రభుత్వం విద్యా కమిటీల ఏర్పాటుకు పూనుకొంది. అప్పట్లో జరిగిన ఈ ఎన్నికలను వైసిపి ప్రభుత్వం బహిష్కరించింది. ఎలాంటి కోరం లేకుండానే తమకు అనుకూలమైన వ్యక్తులను పాఠశాలల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు చైర్మన్ లను నియమించుకున్నారు. పాఠశాల మేనేజ్ కమిటీలో ఒక్కో తరగతికి ఒక ఎస్సీ మహిళ ఒక బీసీ మహిళ తోపాటు మరొకరిని సభ్యుల చొప్పున ఐదు తరగతులకు సంబంధించి 15 మంది సభ్యులను ఎన్నుకుంటారు 15 మంది సభ్యులలో ఒకరిని చైర్మన్గా ను మరొకరిని వైస్ చైర్మన్ గాను ఎన్నుకుంటారు చైర్మన్ గా ఎన్నిక కాబడిన వ్యక్తికి సంబంధించిన పిల్లలు ఆ పాఠశాలలో చదువుతూ ఉంటేనే చైర్మన్కు అర్హత పొందుతారు. ఈ పాఠశాల కమిటీ మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలి. ఆరు నెలలకు ఒకసారి పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలకు హాజరు కావాల్సి ఉంటుంది. పాఠశాల అభివృద్ధికి సంబంధించి ఎన్రోల్మెంట్ ప్రకారం 60 శాతం పిల్లలు ఉంటే పదివేల రూపాయలు 60 శాతం కంటే ఎక్కువ ఉంటే 25 వేల రూపాయలు రెండు వందల రూపాయలు ఉంటే 75 వేల రూపాయలను ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తూ ఉంది మంజూరైన నిధులు ఆ పాఠశాల అవసరాల కోసం అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది. పాఠశాల కమిటీల తీర్మానం అనంతరం పాఠశాల అవసరాల కోసం కమిటీ చైర్మన్ సంబంధిత ఉపాధ్యాయులతో జాయింట్ అకౌంట్ ను ఏర్పాటు చేసే నిబంధనలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బండి ఆత్మకూరు మండలంలోని ఈర్నపాడు సంత జుటూరు, నారాయణపురం, లింగాపురం, సింగవరం, ఎర్రగుంట్ల,బండి ఆత్మకూరు ఉన్నత పాఠశాలలతో పాటు మండలంలోని 28 ప్రాథమిక పాఠశాలలోనూ విద్యా కమిటీల నియామకం జరిగింది. ఈ విద్య కమిటీకి రెండేళ్ల పాటు అర్హత ఉంటుంది. ఇందులో చైర్మన్ తో పాటు ముగ్గురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించడం, నెలకోసారి విద్యార్థుల విద్యా విధానం పనితీరుపై సమావేశాలు నిర్వహించడం, పిల్లలు సక్రమంగా బడికి వస్తున్నారా లేదా అన్న విషయాలపై ఉపాధ్యాయులతో చర్చించడం కమిటీ యొక్క ప్రధాన ఉద్దేశం. ఇలాంటి విషయాలలో విద్యా కమిటీ లను ఏర్పాటు చేసినప్పటికీ వారిలో ఏమాత్రం కదలిక కానీ చర్యలు కానీ లేకుండా పోయాయి. ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొన్ని గ్రామాలలో వంట మనుషులపై తమ అధికారాన్ని ప్రయోగించారు. పూట గడవని స్థితిలో ఉన్న పేద మహిళలను ఆ పనులను తప్పించి తమకు అనుకూలురుగా ఉన్న వారిని నియమించుకున్నారు అన్న విమర్శలు వినవచ్చాయి. మరి కొన్ని గ్రామాలలో స్కావెంజర్లను కూడా తొలగించే పనులకు పూనుకున్నారు. పాఠశాలల్లో కనీస వసతులను సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో విద్యా కమిటీలు ఘోరంగా విఫలమయ్యాయి. కొన్ని పాఠశాలలు ఇప్పటికీ వసతులలేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. సోమయాజుల పల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడంతో పిల్లలు చింత చెట్లను ఆసరాగా తీసుకొని బహిర్భూమిని ఉపయోగించుకుంటున్నారు. విచిత్రం



ఏమిటంటే ఈ పాఠశాలకు విద్యా కమిటీ చైర్మన్ మహిళ అయినప్పటికీ ఈ విషయంలో చర్యలు తీసుకోవడం లేదు. బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాల చుట్టూ ప్రహరి గోడ లేకపోవడంతో అక్కడ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గతంలో ఆదర్శ పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరైనప్పటికీ నిధులు లేమితో నిలిచిపోయింది. ఆదర్శ పాఠశాల కుందునదికి సమీపంలో ఉండటంతో గత ఏడాది నవంబర్ నెలలో తుఫాను ప్రభావం కారణంగా పాఠశాల చుట్టూ నీరు చేరి అటు కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పడిన వేదన వర్ణనాతీతం. పాఠశాలల్లో సరైన వసతులు లేక అందరూ అవస్థలు పడుతూ ఉంటే కొంత మంది చైర్మన్లు మాత్రం పాఠశాలలకు వచ్చి సిబ్బందిపై పెత్తనాలు చలాయిస్తూ ఉండటం విచారించదగ్గ విషయం. మరికొన్ని గ్రామాలలో అక్షర జ్ఞానం లేని వ్యక్తులను చైర్మన్లుగా నియమించటంతో వారి అజ్ఞానాన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది స్కూల్ మేనేజ్మెంట్ నిధులను మింగేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. చైర్మన్లు కమిటీ సభ్యులు అలసత్వాన్ని వీడి పాఠశాలల అభివృద్ధి విషయంలో దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## చంద్రన్న సంచార చికిత్స ద్వారా వైద్య సేవలు వినియోగించుకోవాలి - డా. జి. రాజేష్ కుమార్




**బద్వేల్, జనవరి 28 (నంది పత్రిక):**తొట్టిగరి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మంత్రి సెక్టార్ మీటింగ్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డా. జి. రాజేష్ కుమార్ ప్రతి ఇండికేటర్ను సమగ్రంగా సమీక్షించారు. అనంతరం ఫిజియోథెరపిస్టు శరీర నొప్పులు, మోకాళ్ల నొప్పులు వంటి సమస్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు చంద్రన్న సంచార చికిత్స ద్వారా అందుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఫిజియోథెరపిస్టు సూచించిన వ్యాయామాలను ప్రతిరోజూ పాటిస్తూ ఆరోగ్యాన్ని మన చేతుల్లో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, ఫీల్డ్ లెవల్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడేళ్ల మైగ్రేన్ బాధకు చెక్ఁడ ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రిలో నాడీ చికిత్సతో మహిళలకు ఉపశమనం







**హైదరాబాద్, నంది పత్రిక.....**దీర్ఘకాలంగా మైగ్రేన్తో బాధపడుతూ సాధారణ మందులకు స్పందించని రోగులకు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్పేట్లో అందిస్తున్న ఆధునిక చికిత్సలు కొత్త ఆశను కలిగిస్తున్నాయని న్యూరాలజిస్టులు తెలిపారు. ముఖ్యంగా గ్రేటర్ ఆక్సిపిటల్ నర్వ్ (+ూచీ) బ్లాక్ వంటి ఇంటర్వెన్షనల్ విధానాలు క్లిష్టమైన మైగ్రేన్ కేసుల్లో మంచి ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. ఈ వివరాలను బుధవారం రోజు వెల్లడించారు. ఖమ్మం జిల్లాకు చెందిన 36 ఏళ్ల గృహిణి, గత ఏడు సంవత్సరాలుగా రోజూ మైగ్రేన్ తరహా తలనొప్పులతో బాధపడుతూ పలు మందులు వాడినా ఉపశమనం లేకుండా జీవితం గడిపింది. ఈ సమస్య ఆమె దైనందిన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. నవంబర్ 2025లో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్లో ఆమెకు +ూచీ బ్లాక్ చికిత్స చేయగా, తలనొప్పి రోజులు గణనీయంగా తగ్గాయి. అనంతరం మందుల మోతాదును కూడా క్రమంగా తగ్గించగలిగారు. ఇంకొక ఘటనలో, 28 ఏళ్ల పాలిచ్చే తల్లి తరచుగా వచ్చే మైగ్రేన్తో ఆసుపత్రిని సంప్రదించారు. పాలిచ్చే మహిళలకు అనేక మైగ్రేన్ మందులు ఇవ్వలేని పరిస్థితిలో, ఆమెకు +ూచీ బ్లాక్ చికిత్స చేశారు. చికిత్స చేసిన రెండు నెలల్లోనే తలనొప్పి తీవ్రత దాదాపు 70 శాతం తగ్గినట్లు ఆమె వెల్లడించారు. సాధారణ మందులకు స్పందించని లేదా మందుల వినియోగానికి పరిమితులు ఉన్న రోగుల్లో ఈ తరహా ఇంటర్వెన్షనల్ చికిత్సలు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయి," అని డా. వివేక్ పొట్లూరి, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో సుమారు 18 శాతం, పురుషుల్లో 6 శాతం మందిని మైగ్రేన్ ప్రభావితం చేస్తుండగా, దీర్ఘకాలిక మైగ్రేన్ జనాభాలో దాదాపు 2 శాతం మందిని వేధిస్తోంది. సాధారణ తలనొప్పిగా భావించే మైగ్రేన్ వాస్తవానికి వాంతులు, చూపు మసకబారడం, వెలుతురుశబ్దాలకు అధిక స్పందన వంటి లక్షణాలతో కూడిన సంక్లిష్ట నాడీ సంబంధిత వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా వికలాంగతకు కారణమయ్యే వ్యాధుల్లో మైగ్రేన్ రెండో స్థానంలో ఉండగా, యువతుల్లో ఇది మొదటి స్థానంలో ఉంది," అని డా. వివేక్ పొట్లూరి తెలిపారు. నిద్ర నియమాలు, నీటి సేవనం, ఒత్తిడి నియంత్రణ, ఆహార నియమాలు వంటి జీవనశైలి మార్పులతో పాటు, అవసరమైనప్పుడు బ్లాక్స్ మరియు బోటాక్స్ ఇంజెక్షన్లు వంటి ఆధునిక చికిత్సలు మైగ్రేన్ నియంత్రణలో కీలకంగా మారుతున్నాయని వైద్యులు తెలిపారు. ఇవి తక్కువ సమయంలో పూర్తయ్యే అవుట్పేషెంట్ చికిత్సలు కావడం విశేషం.

# ఏప్రిల్ 17,18,19 తేదీలలో సీఐటీయూ 17 వ రాష్ట్ర మహాసభలు




### -ఫిబ్రవరి 12 న సమ్మె ను జయప్రదం చేయాండి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 17,18,19 తేదీలలో సీఐటీయూ రాష్ట్ర 17 వ మహాసభలను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్,నరసింగరావు తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 500 మంది ప్రతినిధులు పాల్గొని 3 రోజుల పాటు చర్చల్లో పాల్గొంటారని తెలిపారు. నంద్యాల కు వచ్చిన ఆయన బుధవారం నంద్యాల సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి కే. ధనలక్ష్మి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. ఏసు రత్నం, ఏ. నాగరాజు సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఓబులులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరసింగ రావు మాట్లాడుతూ 17 వ రాష్ట్ర మహాసభలకు ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. కార్మిక వర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఎప్పుడు లేనివిదంగా కార్మిక వర్గం పైన దాడి జరుగుతుందని, కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరించివేస్తున్నారు అని వంద ఏళ్లుగా పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందన్నారు. ఈ కోడ్ ల వలన వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం ఫ్యాక్టరీ యజమానులకు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. కార్మికుల వేతన చట్టం ప్రకారం ప్రస్తుత ధరలకు అనుగుణంగా కార్మికుల కుటుంబ అవసరాల కు అనుగుణంగా వేతనాలు పెంచాల్సి ఉండగా ఆ వేతన వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. గిగ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించడంలోనూ, వారికీ భద్రత కల్పించడంలోనూ ప్రభుత్వాలు శ్రద్ధ చూపడంలేదన్నారు. అంగన్వాడీ, ఆశా వంటి స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి వారికీ కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. భవన నిర్మాణం రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు సెస్ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉండగా సెస్ నే ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. నంద్యాలో ఏప్రిల్ నెలలో 17,18,19 తేదీలలో జరుగబోయో రాష్ట్ర మహాసభల్లో వీటన్నిటిపైన చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ను రూపొందిస్తామని అయన తెలిపారు.

**ఫిబ్రవరి 12 న సమ్మె ను జయప్రదం చేయాండి** లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న సమ్మె ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్,నరసింగరావు కార్మికులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సి హెచ్ నరసింగ రావు మాట్లాడుతూ 100 ఏళ్ల కిందట పోరాడి సాధించుకున్న పనిగంటల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ యాజమాన్యలకు అనుకూలంగా ఉండేలా, కార్మికుల శ్రమను దోచుకోవడానికి వీలుగా 4 లేబర్ కోడ్ లను నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిందన్నారు. అనంతరం సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు కోసం స్కీమ్ వర్కర్లను నియమిస్తే రాష్ట్రంలో వారిని అనేక కార్యక్రమాలకు ఇష్టం వచ్చినట్లు ఊయోగించుకుంటూ వెట్టి చాకిరీ చేయిస్తుందని ఆరోపించారు. స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనాలు అమలు చేయడంలడని ఆమె అన్నారు. ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించే విధానానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తిలోదకాలు ఇస్తున్నారన్నారు. కార్మికుల హక్కులను హరించి వేసే ప్రభుత్వం విధానాలపై ఫిబ్రవరి 12 న జరిగే సమ్మెలో కార్మిక, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె కోరారు. విలేకర్ల సమావేశంలో జిల్లా కార్యదర్శి నాగరాజు రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను, కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. జిల్లాలో సిమెంట్ పరిశ్రమలు అధికంగా ఉన్నాయని వాటిలో పని చేసే కార్మికులకు భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రోడ్డు సేఫ్టీ బిల్లు పేరుతో డ్రైవర్లను, ఆటో కార్మికులను ప్రభుత్వం వేదించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు కే ఎం డి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రైవర్లు క్లీనర్ల కు వైద్య శిబిరం



**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 . (నంది పత్రిక ):**నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల మరియు శాంతిరామ్ గ్రూప్ కింద ఉన్న ఇతర సంస్థల డ్రైవర్లు మరియు క్లీనర్ల కోసం సమగ్ర వైద్య శిబిరం నిర్వహించబడింది. విద్యార్థులు మరియు అధ్యాపకుల రవాణాకు బాధ్యత వహించే వారి భద్రత మరియు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అశోక్ లేలాండ్ మరియు శాంతిరామ్ జనరల్ హాస్పిటల్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించాయి. రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మార్గదర్శకాలు మరియు సూచనల ప్రకారం శిబిరంలో వివిధ ముఖ్యమైన వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. వీటిలో కంటి పరీక్షలు, రక్తంలో చక్కెర మరియు మధుమేహం పరీక్షలు, ఈసిజీ మరియు రక్తపోటు పరీక్షలు ఉన్నాయి. డ్రైవర్లు మరియు క్లీనర్లు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చూడటం ఈ చొరవ లక్ష్యం, ఇది రోజువారీ ప్రయాణిస్తున్న విద్యార్థులు మరియు సిబ్బంది భద్రతకు చాలా ముఖ్యమైనది. ఈ సందర్భంగా అశోక్ లేలాండ్ బ్రాంచ్ మేనేజర్ హెచ్. సాదిక్ వలి మాట్లాడుతూ, రవాణా సిబ్బందికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. సేల్స్ మేనేజర్ మధుసూధన్ (కర్నూలు) కూడా సమావేశంలో ప్రసంగిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో మరియు సురక్షితమైన రవాణాను నిర్ధారించడంలో నివారణ ఆరోగ్య సంరక్షణ కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పారు. దాదాపు 150 మంది డ్రైవర్లు మరియు క్లీనర్లు వైద్య శిబిరంలో చురుకుగా పాల్గొన్నారు మరియు అందించిన ఉచిత ఆరోగ్య సేవల నుండి ప్రయోజనం పొందారు. ఈ కార్యక్రమాన్ని ఇన్స్టిట్యూట్ ట్రాన్స్పోర్ట్ ఇన్చార్జ్ హర్ష వర్ధన్ నిర్వహించారు, వారు ఏర్పాట్లను సమర్థవంతంగా సమన్వయం చేశారు. శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుబ్రమణ్యం, పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు మరియు శిబిరాన్ని సులభతరం చేసినందుకు శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది భద్రతను నిర్ధారించడంలో ఇటువంటి వైద్య శిబిరాలు చాలా ముఖ్యమైనవని ఆయన పేర్కొన్నారు మరియు అశోక్ లేలాండ్ మరియు శాంతిరామ్ జనరల్ హాస్పిటల్ వారి సామాజిక బాధ్యత మరియు మద్దతును ప్రశంసించారు. పాల్గొనేవారి నుండి సానుకూల స్పందనతో శిబిరం విజయవంతంగా ముగిసింది, భద్రత, ఆరోగ్యం మరియు సమాజ సంక్షేమం పట్ల సంస్థ యొక్క నిబద్ధతను బలోపేతం చేసింది.



## నిరుద్యోగ రణభేరికి అధిక సంఖ్యలో తరలిరండి కె శ్రీనివాసులు

**కర్నూలు నంది పత్రిక.....** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జనవరి 30న విజయవాడలో జరిగే నిరుద్యోగ రణభేరికి అధిక సంఖ్యలో నిరుద్యోగుల తరలిరావాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు నగర కార్యదర్శి బిసన్న లు పిలుపునిచ్చారు . బుధవారం నాడు కర్నూలు నగరంలోని వివిధ కోచింగ్ సెంటర్స్, స్టడీ హాల్స్, లో నిరుద్యోగ రణబేరి కి సంబంధించిన పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 యువ గళం పాదయాత్ర ముగింపు సభలో ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని ఉపన్యాసాలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత తమ్ముళ్లు రాసి పెట్టుకోండి ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారు తప్ప అధికారం చేపట్టి రెండో జనవరి పూర్తి అవుతావున్న జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని వారి విమర్శించారు ఎన్నికలకు ముందు మాది మాటలు చెప్పే ప్రభుత్వం కాదని చేతల్లో చూపిస్తామని బాబు షూరిటీ జాబ్ గ్యారంటీ అని హామీ ఇవ్వడమే కాకుండా అలా కాన్నిపక్షంలో నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తా ఉన్న ఇప్పటివరకు ఉద్యోగాల ప్రకటనలు కేవలం రంగురంగుల ప్రకటనలతో టీవీ ఇంటర్వ్యూలలో లక్షల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించామని తప్పుడు మాటలతో యువతను మోసం చేస్తున్నారని ఇలాంటి సందర్భంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి జనవరి 30వ తేదీన నిరుద్యోగ రణభేరి పేరుతో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమంలో అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు అఖిల్,చంటి, శ్రీకాంత్ కళాకారు తదితరులు పాల్గొన్నారు



## మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి బుగ్గన.



**బేతంచెర్ల జనవరి 28 (నంది పత్రిక).** బేతంచెర్ల మండల సిమెంట్ నగర్ గ్రామ నివాసితులైన వైసీపీ నాయకులు బండి మహేష్, బండి కుమార్, ఓం శివ గార్ల తల్లి బండి విజయలక్ష్మి(80 సం.లు) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బుధవారం నాడు సిమెంట్ నగర్ బండి వారి ఇంటి దగ్గరికి వెళ్లి,వారి కుటుంబ సభ్యులు బండి మహేష్, బండి కుమార్, బండి ఓం శివ, బండి శివకృష్ణ ను పరామర్శించారు. అదే గ్రామంలో గంటశాల పవన్ కుమార్ (38) మంగళవారం తెల్లవారుజామున చనిపోయిన సందర్భంగా,వారి కుటుంబ సభ్యులు భార్య కవిత, వారి పిల్లలను పరామర్శించి మీకు అన్ని విధాలుగా అండంగా ఉంటానని తెలిపారు. బుగ్గన వెంట బేతంచెర్ల నగర పంచాయితి చైర్మన్ సిహెచ్.చలం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, సొసైటీ మాజీ చైర్మన్ రుద్రవరం నారాయణ, వైసిపి నాయకులు యాకోబు, పబ్లిసిటీ వింగ్ వలి భాష, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, వైసిపి నాయకులు గూని నాగేశ్వరరావు, సురేంద్ర నాయుడు, చింటూ, సిబి నగర్ గ్రామ వైసిపి నాయకులు యాకోబు, కందికాయపల్లె రామచంద్రుడు, గిడ్డయ్య, దాసు, జాకోబ్, జేమ్స్, వెంకటరావు, రామాంజనేయులు, రంగస్వామి, రమేష్, రాజు, విజయ్,ఆర్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వార్డెన్లు వసతి గృహ విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

**మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**

**ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో, జనవరి 28(నంది పత్రిక):- వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థులను వార్డెన్లు, సిబ్బంది తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా సూచించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వసతులు, పరిశుభ్రత, భోజన నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, ఆ నిధులు సద్వినియోగం కావాలంటే మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. టాయిలెట్లు, బాత్రూంలను ప్రతిరోజూ శుభ్రపరిచి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని తెలిపారు. వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థుల సంఖ్య, వారి విద్యాభ్యాసం, వసతులపై హాస్టల్ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్, వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులో ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి



పాఠశాలకు హాజరుకావాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో వసతి గృహ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రమించి, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## వాహన రిజిస్ట్రేషన్ సమయంలో రవాణా శాఖ సిబ్బంది పేరిట అదనపు వసూళ్లు చేస్తే చర్యలు తప్పవు

**ఉప రవాణా కమిషనర్ ఎస్ శాంతకుమారి,**



కర్నూలు నంది పత్రిక...... ఉప రవాణాకమిషనర్, కర్నూలు వారి కార్యాలయంలో జిల్లాలో గల అందరు వాహన డీలర్లతో ఒక సమావేశ ఏర్పాటు చేయడం అయినది. జీవిత కాల పన్ను చెల్లించే వాహనాల పై 13.01.26 నుండి జీవిత కాల పన్ను పై 10% రోడ్ సేఫ్టీ సెస్ ను వసూలు చేయాలని మరియు 01.01.26 నుండి అన్ని ట్రాన్స్పోర్ట్ వాహనాలకు వెహికల్ లోకేషన్ ట్రాకింగ్ డివైస్ అమరిక గూర్చి ఉప రవాణా కమిషనర్ ఎస్ శాంతకుమారి వివరించడం జరిగింది. - అదేవిధంగా వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ లో సంబంధిత టాక్సులు, రుసుములు, ఇతర ఫీజులు తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ముఖ్యంగా వాహన రిజిస్ట్రేషన్ సమయంలో రవాణా శాఖ సిబ్బంది పేరిట అదనపు వసూళ్లు చేస్తే ఆయా డీలర్ల యొక్క లైసెన్సులను సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా వాహన డీలర్లు, రవాణా శాఖ సిబ్బంది పేరిట అదనపు వసూళ్లు చేస్తే తగిన ఆధారాలతో నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఉప రవాణా కమిషనర్ ఈ ప్రకటనలో తెలియజేశారు. - ఈ సమావేశంలో ఆర్టీవో ఎల్. భరత్ చవాన్, మోటార్ ట్రాన్స్పోర్టు వెహికల్ అధికారులు, రవాణా శాఖ సిబ్బంది, జిల్లాలోని అందరు వాహన డీలర్లు పాల్గొన్నారు.

## డేగల పేటలో విద్యుత్ మోటార్ ఏర్పాటు.

**ఈఓ అశ్విన్ కుమార్.**



శిరివెళ్ల :(నంది పత్రిక) సిరివెళ్ల మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో బోరు బావికి విద్యుత్ మోటార్ ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో ఈఓ అశ్విన్ కుమార్ తెలియజేశారు. డేగల పేటలోని కాలనీ ప్రజలకు నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా స్టోరేజ్ ట్యాంకు ను సైతం ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఉన్న విద్యుత్ మోటారు మరమ్మతులకు గురై శిథిలావస్థకు చేరడం వల్ల వాటి స్థానంలో నూతన విద్యుత్ మోటార్ ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ మోటార్ ను వెలికి తీయడానికి రుద్రవరం, శిరివెళ్ల తదితర గ్రామాలకు చెందినటువంటి మోటార్ మెకానికులు శ్రమించాల్సి వచ్చిందని ఈఓ తెలియజేశారు. ఈ సందర్భంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే గ్రామీణ నీటి సరఫరా లో భాగంగా విద్యుత్ మోటార్ తోపాటు నూతన పైపులు అమర్చినట్లు అశ్విన్ కుమార్ తెలియజేశారు.

## శబరిమల బంగారం కేసులో కీలక మలుపు..

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శబరిమల గర్భగుడి స్వర్ణ బంధనం (బంగారు తాపడం) చోరీ కేసులో కీలక పురోగతి లభించింది. గర్భగుడి తలుపులను మార్చలేదని, వాటిపై ఉన్న రాగి రేకుల మీద నుంచి బంగారు పొరను మాత్రమే నేర్పుగా దోచుకున్నారని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. ఈ మేరకు విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్సీ) శాస్త్రవేత్తలు సమర్పించిన నివేదికను, ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) బుధవారం కేరళ హైకోర్టుకు సమర్పించింది. ప్రస్తుతం గర్భగుడికి ఉన్నవి అసలైన రాగి రేకులేనని, వాటిని మార్చలేదని వీఎస్ఎస్సీ శాస్త్రవేత్తలు తమ నివేదికలో స్పష్టం చేశారు. తలుపుల చెక్క ఫ్రేమ్‌వర్క్ (స్థానికంగా 'కట్టిలో' అంటారు) కూడా పాతదేనని నిర్ధారించారు. దొంగిలించబడింది భారీస్థాయిలో బంగారం కాదని, రాగి రేకులపై ఉన్న బంగారు పొర మాత్రమేనని తేల్చారు. కొన్ని రేకులపై బంగారం శాతం గణనీయంగా తగ్గడాన్ని బట్టి, రసాయనాలను ఉపయోగించి బంగారాన్ని వేరు చేసి ఉంటారని అంచనా వేశారు. రేకులపై కనిపించిన మార్పుల వల్ల వాటిని పూర్తిగా మార్చేసి ఉంటారని ఇప్పటివరకు ప్రచారం జరిగింది. అయితే, బంగారం వెలికితీతకు ఉపయోగించే పాదరసం వంటి రసాయనాల ప్రయోగం వల్లే వాటి ఉపరితలంలో మార్పులు వచ్చాయని, భౌతికంగా వాటిని మార్చలేదని శాస్త్రవేత్తలు వివరించారు. ఈ వాదనతో అంతర్జాతీయ ముఠాలకు విక్రయించి ఉంటారన్న ఊహాగానాలకు తెరపడినట్లయింది. ఈ కేసుకు సంబంధించి మరిన్ని విశ్లేషణలు కొనసాగుతున్నాయని, పాత గర్భగుడి తలుపుల నమూనాలతో పోల్చి తుది నివేదికను త్వరలోనే సమర్పిస్తామని వీఎస్ఎస్సీ అధికారులు సిట్‌కు తెలిపారు.

## అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత, సమయపాలన తప్పనిసరి

**ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**అన్న క్యాంటీన్‌లో టోకెన్ తీసుకొని భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల బ్యూరో, జనవరి 28(నంది పత్రిక):- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతను కట్టుదిట్టంగా పాటిస్తూ, నిర్దేశిత సమయానికి భోజన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, భోజనశాల, ఆహార తయారీ విధానం, పరిశుభ్రత నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లు పేదలు, కార్మికులు, దినసరి వేతనదారులకు ఉద్దేశించిన సంక్షేమ కార్యక్రమని పేర్కొన్నారు. ఈ క్యాంటీన్లలో ఉదయం అల్పాహారంగా ఇడ్లీ, పూరి, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్ లను కేవలం రూ.5 లకే అందించడంతో పాటు, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనంగా అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి తప్పనిసరిగా అందించాలన్నారు. అన్న క్యాంటీన్లను నిత్యం శుభ్రపరుస్తూ, పరిశుభ్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భోజనం చేసిన వెంటనే ప్లేట్లు, గ్లాసులు తదితర పాత్రలను శుభ్రపరచడంతో పాటు, వంటగది పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా అన్న క్యాంటీన్‌లో టోకెన్ తీసుకొని భోజనం చేసి, భోజన నాణ్యత, రుచి, సమయపాలనపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆహార పట్టికలు, రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీలించి, లోపాలు లేకుండా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు.



# అంగన్‌వాడీ ల ద్వారా సమగ్ర సేవలు అందించాలి





**జిల్లాలో సామ్ , మామ్ ( ఉన్న పిల్లలు ఉండకూడదు**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, నంది పత్రిక.....అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, పిల్లలకు సమగ్రమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశించారు.బుధవారం పత్తికొండ ఎమ్ కన్వెన్షన్ హాల్ లో పత్తికొండ డివిజన్ సిడిపిఓ లు, అంగన్వాడీ సూపర్వైజర్లతో, అంగన్వాడి కార్యకర్తలతో మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాల అమలు పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు నాణ్యత భోజనం అందించడంతో పాటు విద్యాబోధన, ఆటపాటలు బాగా నేర్పించాలన్నారు. పిల్లలందరినీ ఉదయం 9 గంటలకి అంగన్వాడి కేంద్రానికి తీసుకురావాలని, ఉదయం నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖచ్చితంగా అంగన్వాడీ కేంద్రంలోనే ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. పిల్లలు కేంద్రానికి వచ్చినప్పుడు వారు స్నానం చేసి, శుభ్రమైన బట్టలు వేసుకున్నారా లేదా అని గమనించాలన్నారు. కేవలం రైమ్స్, ఆల్ఫాబెట్ లు లేదా 123లు మాత్రమే కాకుండా, వారికి క్రమశిక్షణ, వస్తువులను పంచుకోవడం మరియు కేరింగ్ వంటివి నేర్పించాలన్నారు..పిల్లలకు కేవలం సాధారణ రైమ్స్ (పాటలు) మాత్రమే కాకుండా, టీవీల ద్వారా దృశ్య రూపంలో పాఠాలు నేర్పించాలని, అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. మన జిల్లాలో సామ్ మరియు మామ్ ఉన్న పిల్లల సంఖ్య ఉండకూడదన్నారు..గర్భిణీలు , బాలింతలకు టేక్ హోమ్ రేషన్ (టిహెచ్ఆర్) అందించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం మరియు హోమ్ విజిట్స్ చేయడం అంగన్‌వాడీ కార్యకర్తల బాధ్యత అన్నారు. టీహెచ్ఆర్ పంపిణీ ప్రతి నెల మొదటి వారంలోనే పంపిణీని పూర్తి చేయాలన్నారు.. అబెండెన్స్ మరియు ఇతర ప్రభుత్వ పథకాల (పిఎంఎంవివై) వివరాలను ప్రభుత్వం అందించిన మొబైల్ యాప్‌లలోనే ఖచ్చితంగా అప్‌లోడ్ చేయాలన్నారు.అంగన్‌వాడీకి సరఫరా అయ్యే సరుకులను (గుడ్లు, రేషన్ మొదలైనవి) అంగన్‌వాడీ కార్యకర్తలు నిశితంగా పరిశీలించాలన్నారు. గుడ్లు నాణ్యంగా లేకపోయినా లేదా రేషన్‌లో పురుగులు ఉన్నా వాటిని వెంటనే తిరస్కరించాలని, ఫోటోలు తీసి ఆధారంగా ఉంచుకోవాలని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. నాణ్యత లేని వస్తువులను అంగీకరిస్తే భవిష్యత్తులో తనిఖీలు జరిగినప్పుడు మీకే ఇబ్బంది కలుగుతుందని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని హెచ్చరించారు..అంగన్వాడీ కార్యకర్తలు ప్రతిరోజూ కనీసం రెండు ఇళ్లనైనా సందర్శించి, తల్లిదండ్రులకు మరియు ఇంట్లో ఉండే పెద్దవారికి పిల్లల ఆరోగ్యం గురించి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ఆడపిల్లలను చదివిస్తేనే భవిష్యత్తులో వారు మిమ్మల్ని బాగా చూసుకుంటారనే స్ఫూర్తిని తల్లిదండ్రులకు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ అంటే కేవలం పిల్లలకు అన్నం పెట్టడం మాత్రమే కాదని, బాలికల విద్యను, వారి భవిష్యత్తును ప్రోత్సహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఖాళీ ఉన్న కొద్దిపాటి స్థలంలోనైనా ఖచ్చితంగా మునగ చెట్లు, ఆకుకూరలు పెంచాలని కలెక్టర్ ఐసిడిఎస్ పీడీ ని ఆదేశించారు. సచివాలయాల్లోని మహిళా పోలీసులు 11 నుండి 18 ఏళ్ల లోపు బాలికల వివరాలతో కూడిన రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఏదైనా అమ్మాయి కనిపించకపోయినా లేదా వివాహ ప్రతిపాదనలు వస్తున్నట్లు తెలిసినా వెంటనే స్పందించాలన్నారు. ఐ వి ఆర్ ఎస్ కి సంబంధించి గర్భిణీలకు నెలవారీ ఇచ్చే టేక్ హోమ్ రేషన్ లో, పిల్లలకు అందించే ఆహారంలో ప్రజల నుండి సానుకూల స్పందన ఎక్కువ శాతం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి, అందులో రోజూ పెట్టే భోజనం, గుడ్లు, పాలు మరియు గర్భిణీలకు ఇచ్చే రేషన్ ఫోటోలను షేర్ చేయాలన్నారు...కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, అంగన్వాడీ సిడిపిఓ లు, సూపర్వైజర్ లు, వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

## టర్కీ వారి నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి బుగ్గన.

బేతంచెర్ల జనవరి 28 ( నంది పత్రిక ) బేతంచెర్ల పట్టణానికి చెందిన టర్కీ చాంద్ కుమారుడు టర్కీ అక్రమ్, వివాహం గత 15 రోజుల క్రితం జరిగింది.మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి వారి ఇంటి దగ్గరికి బుధవారం వెళ్లి నవ దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించడమైనది. బుగ్గన వెంట నగరపంచాయితీ వైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, సొసైటీ మాజీ వైర్మన్ రుద్రవరం నారాయణ, ఆర్.టి.ఐ వింగ్ రాఘవేంద్ర రెడ్డి,పబ్లిసిటీ వింగ్ వలి భాష, వైసిపి నాయకులు, సలీం, దస్తి శేఖర్, మని, రఫీ, నూర్ అహ్మద్, షేక్ హుస్సేన్, అల్లాబకాష్, షమీమ్, సాహెబ్, అబ్దుల్ రహూల్, సయ్యద్, జహీర్, శాలి, గని, సద్దాం హుస్సేన్, జిలాన్, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, గుని నాగేశ్వరరావు, సురేంద్ర నాయుడు, చింటూ, ముళ్ళ హమీద్ పాల్గొన్నారు.



## పట్టపగ్గాలు లేని బంగారం వెండి ధరలు

బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. పరుగు ఆపకుండా ముందుకు సాగుతున్నాయి. బంగారం ధర పది గ్రాములకు రూ.3,220 మేర పెరిగింది. వెండి కిలోకు రూ.10 వేల మేర పెరిగింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,65,170కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,950 మేర పెరిగి రూ. 1,51,400కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,65,300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,51,550కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే కిలోకు పది వేల రూపాయల మేర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.4,00,000కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.3.8 లక్షలుగా ఉంది. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో బంగారం కంటే వెండి ధరలే హాట్ టాపిక్‌గా మారాయి. 2025 జనవరిలో కేవలం 30 డాలర్ల వద్ద ఉన్న ఔన్సు వెండి ధర.. 2026 జనవరి నాటికి 115 డాలర్లు దాటేసి ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేస్తోంది. కేవలం 12 నెలల్లోనే 270 శాతానికి పైగా పెరగటం సామాన్యమైన విషయం కాదు. అయితే ఈ పెరుగుదల వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటి? ఇది నిజమైన డిమాండ్ లేక కేవలం తాత్కాలిక బుడగనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో వెండి వినియోగం పెరగడంతో ధరలు పరుగులు తీస్తున్నాయని అంటున్నారు. వెండి విడిగా మైనింగ్ అయ్యే లోహం కాదు. ఇది జింక్ వంటి ఇతర లోహాలను తవ్వి తీసేటప్పుడు బై-ప్రొడక్ట్‌గా వస్తుంది. అందుకే డిమాండ్ పెరిగినంత వేగంగా సరఫరాను పెంచడం సాధ్యం కాదు. వెండిపై కేవలం పారిశ్రామిక డిమాండ్ మాత్రమే కాదు..

# 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో కర్నూలు జిల్లా మంచి స్థానంలో ఉండాలి



## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక .....**రానున్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో కర్నూలు జిల్లా మంచి స్థానంలో నిలవాలని, ఇందుకోసం విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి తెలిపారు..బుధవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డివిజన్ లోని మండల విద్యాశాఖ అధికారులు , హెడ్ మాస్టర్ లతో 10 వ తరగతి 100 రోజుల కార్యాచరణ అమలు పై డివిజన్ స్థాయి సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంతకు ముందు కర్నూలు జిల్లా 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే చివరి స్థానాల్లో ఉండడం వల్ల జిల్లా ప్రతిష్ట దెబ్బతింటోందని , రానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో కర్నూలు జిల్లా మంచి స్థానంలో ఉంచాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు..

తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను బడికి పంపేలా ప్రోత్సహించడం వల్ల, ఉపాధ్యాయుల నిరంతర కృషి వల్ల వలసలకు వెళ్లిన విద్యార్థుల సంఖ్యను తగ్గించి వెనక్కు తీసుకొని రావడం జరిగిందన్నారు.. ప్రస్తుతం 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో 60వ రోజు నడుస్తోందని, మిగిలిన 40 రోజులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులు బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై ఎక్కువ దృష్టి సారించి చదివించాలన్నారు. రాబోయే 48 రోజుల్లో కష్టపడి పని చేసి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో జిల్లాకు మంచి ర్యాంక్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లీప్ యాప్ లో విద్యార్థుల మార్కుల నమోదు చేయడంలో పెండింగ్ లేకుండా చూడాలన్నారు. కర్నూలు జిల్లాలో అక్షరాస్యత కేవలం 57% మాత్రమే ఉందని, ఇది జాతీయ సగటు కంటే తక్కువ అన్నారు. జిల్లాలో మార్పు తీసుకురావాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. జిల్లాలో 1,61,000 మంది నిరక్షరాస్యులను గుర్తించామని, వారికి శిక్షణ ఇచ్చి అక్షరాస్యులుగా తీసుకురావాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లాలో డ్రాపౌట్స్ తగ్గాలని, అక్షరాస్యత పెరగాలని కలెక్టర్ తెలిపారు.

**ఐ వి ఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ లో పురోగతి తీసుకొని రావాలి**

మధ్యాహ్న భోజన నాణ్యత బాగుండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హెడ్ మాస్టర్లు పేరెంట్స్ తో వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి, సంబంధిత గ్రూప్ లో విద్యార్థులకు ప్రతిరోజూ పెడుతున్న భోజనం ఫోటోలు, పారిశుధ్య నిర్వహణ ఫోటోలు, సిలబస్ అప్‌డేట్స్ వివరాలను పంపాలన్నారు. చిక్కీ ప్యాకెట్లపై ఉన్న ఎక్స్‌పైరీ డేట్ గురించి పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, తయారీ తేదీ నుండి 3 నెలల వరకు వాడుకోవచ్చు అనే అంశంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో ఆదోని ఆర్డీఓ అజయ్ కుమార్, డి ఈ ఓ సుధాకర్ , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సర్వేలపై తనిఖీలు సమీక్షలు



## బి కోడూరు ను సందర్శించిన డి.ఎల్.డి.ఓ అన్వరా బేగం

**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 28** : ఆత్మకూరు డివిల్ డివో అన్వరా బేగం మంగళవారం సాయంత్రం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. దాదాపు గంటసేపు డీఎల్డీవో సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అటెండెన్స్,మూమెంట్ క్యాజువల్ లను పరిశీలించారు. వ్యక్తిగత కుటుంబ సర్వేలో సచివాలయ సిబ్బంది అందరూ భాగస్వామ్యం కావాలని ఇందులో ఎవరికి మినహాయింపు లేదని తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న సర్వేలన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటి పనులను కొళాయి పనులను ఫిబ్రవరి 15లోగా 100% పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయంలో సిబ్బంది ఏమి పనులు చేస్తున్నారన్న విషయంపై ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ప్రసాద్ గ్రేడ్ 2 సెక్రటరీగా వెలుగోడు పంచాయతీకి బదిలీ అయ్యారు. ఇన్చార్జి డిజిటల్ అసిస్టెంట్ గా మహిళ కానిస్టేబుల్ లక్ష్మి తులసి విధులను నిర్వహిస్తున్నారు. ఈ సర్వీసెస్ కు సంబంధించి న సేవల ద్వారా ఎన్ని రిజిస్టర్ చేశారు, ఎంతమంది ప్రజలు చలానాలు డబ్బు రూపం లో చెల్లించారు. వాటికి సంబంధించి న డబ్బును బ్యాంకులో చెల్లించారా లేదా అన్న విషయాలపై డిఎల్డిఓ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలను త్వరితగతిన పూర్తిచేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం పంచాయతీ కార్యదర్శి రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. మరోవైపు స్వర్ణ గ్రామం మరియు స్వర్ణ వార్డుకు సంబంధించిన జిల్లా డిజిఓ శివారెడ్డి వివిధ రకాల సర్వేలపై టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. వ్యక్తిగత కుటుంబ సర్వే,పెండింగ్ ఈకేవైసీ, వాట్సాప్ గవర్నెన్స్, స్వర్ణ గ్రామ ప్రొఫైల్, మానిడేటరీ బయోమెట్రిక్, అక్షరాంధ్ర, కౌసల్య ఎగ్జామ్స్, ఎంప్లాయిస్ అటెండెన్స్ తదితర వాటిని గురించి టెలి కాన్ఫరెన్స్ లో చర్చించారు. పెండింగ్ లో ఉన్న సర్వేలను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మరోవైపు మండల జి ఎస్ డబ్ల్యు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి మంగళవారం



సాయంత్రం పార్లపల్లె కాకనూరు గ్రామాలను సందర్శించారు. వ్యక్తిగత కుటుంబ సర్వే పై జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. సర్వేలకు సంబంధించి జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా సైతం ప్రతిరోజు మానిటరింగ్ చేస్తూ ఉన్నారు. అయితే సర్వేలకు సంబంధించి సర్వర్ మొరాయిస్తూ ఉండటంతో సర్వేల ప్రగతి ఆలస్యం అవుతూ ఉంది. గత ఏడాది డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఏకీకృత కుటుంబ సర్వే వచ్చేనెల ఫిబ్రవరి 10వ తేదీ లోగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యంగా నిర్ణయించడంతో సచివాలయ సిబ్బంది సర్వేలలో మునిగి చేరుతున్నారు. ఎంపీడీవో గాయత్రి సంత జుటూరు, పెద్దదేవలాపురం గ్రామాలను సందర్శించి సర్వేల పనితీరుపై సచివాల సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

# పశు ఆరోగ్య శిబిరాలు రైతన్నకు వరాలు : సొసైటీ చైర్మన్ కొండమడుగుల





**శిరివెళ్ల ( నంది పత్రిక)** : సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ సుధాకర్ అధ్యక్షతన పశువైద్యాధికారి శ్రీనివాసులు పశుఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శిరివెళ్ల సహకార సంఘ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గేదెలు ఆవులు జీవాలు ఇతర మూగజీవాలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా కొండమడుగుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గతంలో పాడి పరిశ్రమకు పెట్టింది పేరైనటువంటి వీరారెడ్డి పల్లె ఇతర గ్రామాలు ఉండేవని నేడు పశుపోషకులు తక్కువై పాడి పరిశ్రమ భారంగా భావించారని అయితే ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాధునిక యంత్రాలు ప్రవేశించడం పచ్చగడ్డి అందుబాటులో ఉండడం వల్ల తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ గారి పాలనలో తిరిగి పాడి పరిశ్రమ పుంజుకుంటున్నదని కొండమడుగుల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పాడి ఉన్న ఇంట సిరుల పంట కవ్వమాడిన ఇంట కరువే ఉండదంట అన్న సూక్తుల ఆధారంగా పాడి పరిశ్రమ విరాజిల్లినట్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రైతులు ప్రముఖులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో 100% ఫలితాలకై కృషి చేయండి .

## డిప్యూటీ డిఈఓ శంకర్ ప్రసాద్.



**శిరివెళ్ళ(నంది పత్రిక)** పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు సాయంత్రం ప్రత్యేక తరగతులను కచ్చితంగా నిర్వహించేలా ప్రధానోపా ధ్యాయులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్ పిలుపునిచ్చారు.మండల పరిధిలోని శిరివెళ్ల ఎంఆర్సి భవనంలో డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూస్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారుపది పరీక్షల్లో ఉత్తీర్ణత పెరిగేలా నాణ్యతతోకూడిన బోధన జరిగేలా చూడాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు టీచర్లు వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని సూచించారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ, సకాలంలో సిలబస్ పూర్తి చేసి కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.నిర్దేశిత కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ఉత్తీర్ణత పెరగడానికి మెరుగైన బోధన అందించాలని డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్ తెలిపారు. క్షేత్రస్థాయిలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఎంఈఓ లు ' సీ' గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి వారు ఏ అంశాలు వెనుకబడి ఉన్నారో ఆయా అంశాల ప్రకారం ప్రణాళిక తయారు చేసుకొని వాటిపై పిల్లల మీద తల్లిదండ్రులకు కూడా అవసరమైతే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారిని కూడా పిల్లలకు ప్రోత్సాహం అందించేలా చూడాలని డిప్యూటీ డిఈఓ తెలిపారు. 100% రిజల్ట్ తీసుకురావడం అందరి బాధ్యత అనిమధ్యాహ్న భోజన విషయంలో గానీ, టాయిలెట్స్ విషయంలో గానీ, పాఠశాల పరిశుభ్రత అంశాలలో గాని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కోటపాడు హెచ్ఎం నాగమణిని సన్మానించిన కోటపాడు గ్రామస్తులు.



**సిరివెళ్ల(నంది పత్రిక)** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో మండల ఆదర్శప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలుగా పనిచేస్తున్న నాగమణి ని 77వ రిపబ్లిక్ డే సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు . అవార్డు గ్రహీతను కోటపాడు గ్రామంలోని శివ గౌరీ గణేష్ కమిటీ సుధా రవణమ్మ, కల్లూరి లక్ష్మీదేవి మరియు కమిటీ సభ్యులందరూ కలిసి సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో శ్రీనివాసులు, బాల పుల్లారెడ్డి, వెంకటరమణ, చిన్న బాబు, బాదుల్లా, పృథ్వి కుమార్ రెడ్డి మరియు ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి బుగ్గనకు శాలువ కప్పి సత్కరించిన ఆర్య వైష్యులు.




**బేతంచెర్ల జనవరి 28 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు,ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని, బేతంచెర్ల పట్టణానికి చెందిన ఆర్యవైష్యులు,బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బుగ్గన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి,ఆర్య వైష్యులందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి బుగ్గనను ఆర్యవైశ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఆర్య వైష్యులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ.

**బేతంచెర్లజనవరి 28 (నందిపత్రిక).** బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ను నంద్యాల ఎస్పీ సునీల్ షేరాన్ డోన్ కు వెళ్తూ బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ను బుధవారం నాడు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని సీసీ కెమెరాలగదిని, రిసెప్షన్ గదిని అలాగే సీఐ వెంకటేశ్వరావు గదిని, స్టేషను లోపల పరిసరాలను పరిశీలించడం జరిగింది.జిల్లా ఎస్ పి వెంట సిఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్ బాబు పోలీస్ సిబ్బంది కలరు.



# విశ్వకర్మ గోల్డ్ స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పరిశీలించిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ



**కర్నూలు నంది పత్రిక.** ...విశ్వకర్మ గోల్డ్ స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ నగరంలో ధనాలకోట వాసు నేతృత్వంలోని విశ్వకర్మ గోల్డ్ స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ వారి భారతదేశం నందు మొట్టమొదటగా ఎం.ఎస్. ఎం.ఈ. స్కీమ్ ద్వారా ఏర్పాటు కాబడినటువంటి గోల్డ్ క్లస్టర్ ను సందర్శించి బంగారు ఆభరణములు తయారీ,హాల్ మార్క్ సర్టిఫికేట్ మరియు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఆభరణములు తయారీలో శిక్షణ మొదలగు విషయముల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ ఇప్పటికీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఆభరణములు తయారీలో మా సంస్థ ద్వారా చాలా మంది యువత కు ఆభరణములు తయారీ నందు శిక్షణ ఇచ్చినట్టు చైర్మన్ కి తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ పంచ వృత్తులలో ఒకటైనటువంటి స్వర్ణకారులకు ఎం.యస్.ఎం.ఇ స్కీమ్ ద్వారా గోల్డ్ క్లస్టర్లు ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వం లోన్లు మంజూరు చేస్తుందని తద్వారా స్వర్ణకారులకు లబ్ది చేకూరుతుందని అలాగే కూటమి ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అలాగే మన ప్రియతమ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు సుముఖంగా ఉన్నారని ఇప్పటికే ఆ దిశగా కార్యాచరణ చేస్తున్నారు అని తెలియజేశారు మరియు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అర్హులకు రుణాలు మంజూరు చేయడానికి నా శాయశక్తుల ప్రయత్నం చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్టేట్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ , బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ (ఎం.డి), విజయవాడ నగర విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు కుర్మాచార్యులు ,విజయవాడ నగర పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్ సంఘం అధ్యక్షులు రంగబాబు , పెంటపాటి కిరణ్ మరియు విశ్వబ్రాహ్మణ నాయకులు, స్వర్ణకారులు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...



# నూరు శాతం పేపర్ లెస్ విధానం, పూర్తిస్థాయి రోగి ఆరోగ్య సేవల డిజిటలైజేషన్ ప్రభుత్వ ధ్యేయం...

## విజయలక్ష్మి డిప్యూటీ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్







**కర్నూలు నంది పత్రిక....** అన్ని ప్రభుత్వ వైద్యశాలలో రోగుల యొక్క అన్ని రకాల సేవలు పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం కర్నూల్ మెడికల్ కాలేజీ అందలి న్యూ లెక్చరర్ గ్యాలరీలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వైద్యులకు నర్సింగ్ సిబ్బందికి ఫార్మసీ ఆఫీసర్లకు టెక్నికల్ సిబ్బందికి పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాయలసీమ జోన్ కు ఈ శిక్షణ కార్యక్రమాలకు నోడల్ ఆఫీసర్ గా ఉన్న ఆమె మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర గౌరవ ఆరోగ్యశాఖమాత్యులు ప్రిన్సిపాల్ సెక్రెట్రి, వైస్ ఛాన్సలర్, డి.యం.ఇ వివిధ ఆరోగ్య విభాగాల అధికారులతో నిర్వహించిన రివ్యూ లో అన్ని ప్రభుత్వ వైద్య సేవలు పేపర్ లెస్ విధానంలో నిర్వహించాలని రోగులకు అందిస్తున్న అన్ని రకాల వైద్య సేవలు, సదుపాయాలు రోగి యొక్క ఆరోగ్య స్థితిగతులు పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయడానికి నిర్ణయం తీసుకున్నారని అందులో భాగంగా 10 రోజుల్లో అన్ని టీచింగ్ హాస్పిటల్స్ లో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని నిర్ణయించారని తెలిపారు. ఇప్పటికే కడప తిరుపతి నెల్లూరు జిల్లాలు పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర, జిల్లా ఎన్ఐసీ సాంకేతిక సిబ్బంది స్టాటిస్టికల్ సిబ్బంది శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఆరోగ్య సేవలు కొరకు వచ్చిన ప్రతి రోగికి ఏ బి హెచ్ ఎ యాప్ డౌన్లోడ్ చేసుకునే విదంగా క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఓపి సేవలు వద్ద ఏ బి హెచ్ ఎ ఆప్ స్కానర్ పోస్టర్ లను విరివిరిగా ఎక్కువ మందికి అందుబాటులో ఉండేలాగా ఏర్పాటు చేశామన్నారు.ఒపీడీ,ఐపిడి, ఐసీయు,సర్జరీ, లేబరేటరీ,రేడియాలజీ సేవల వివరాలు విధిగా నెక్స్ట్ జెన్ ప్లాట్ ఫార్మ్ నందు నమోదు తప్పని సరి అని తెలిపారు. మనమిత్ర ఇంటిగ్రేషన్ ఆప్ ద్వారా ఆన్ లైన్ లో వైద్యుల అపాయింట్మెంట్ ముందుగానే తీసయకునే ఏర్పాట్లు కూడా త్వరలో తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 500 మంది వివిధ విభాగాల సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎమ్.ఇ లు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరసమ్మ, హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్, రీజనల్ ఐ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, ఎన్.ఐ.సి.డి.డి ఎలెన్ ప్రమోద్, నర్సింగ్ సిబ్బంది అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చరితమ్మ చొరవతో కేసి కి నీరు

**-ఈనెల 13 వరకు నీరు విడుదల**

**-కేసీ నీటి సంఘం 13 ఛైర్మెన్ పంట రామచంద్రారెడ్డి, డబ్ల్యూ 15 ఛైర్మన్ ఈశ్వర్ రెడ్డి**

**-మండల అభివృద్ధి గౌరు చరితమ్మ ద్వారానే సాధ్యం: పంట దిలీప్ కుమార్ రెడ్డి**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 . (నంది పత్రిక ):** ఈనెల 13 వరకు కేసీ కెనాల్ కు నీరు విడుదల చేయబడుతుందని డబ్ల్యు 13, 15 చైర్మన్లు అయినా పంట రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి తెలిపారు.గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజుల కిందట ఎమ్మెల్యే గౌరు చరితమ్మను కలిసి రైతు సమస్యలు తెలపడం జరిగింది. తెలిపిన వెంటనే మా ముందరే ఆమె ఇన్చార్జి మినిస్టర్ తో మరియు నీటిపారుదల శాఖ మంత్రి తో మాట్లాడి మా రైతులకు కచ్చితంగా ఒక 20 రోజులు నీళ్లు కావాలని తెలపడం జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు, నందికొట్కూరు ఎమ్మెల్యే జయ సూర్య సహకారంతో గడివేముల మండల రైతులకు నీటి విడుదలకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నీరు ఈనెల 13వ తేదీ వరకు వస్తాయని, నీటిని పొదుపుగా వాడుకుంటూ కింది రైతులకు సహకరించాలని ఆయన తెలిపారు. దీనితో మండల ప్రజలు ఎమ్మెల్యే గౌరు చరితమ్మకు కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల లో చెప్పిన మాట ప్రకారం ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలు కాకముందే ప్రభుత్వంతో మాట్లాడి ఔటర్ రింగ్ రోడ్డును శాంక్షన్ చేసిన ఎమ్మెల్యే గౌరు చరితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అలగనూరు రిజర్వాయర్ ను కూడా త్వరలో పనులు ప్రారంభించి, రైతుల సమస్యను తీర్చి, రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే గౌరు చరితమ్మ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గౌరు చరితమ్మ మరియు కూటమి ప్రభుత్వం సహకారంతో మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందుకు నిదర్శనం గత ఐఏబీ మీటింగ్లో నీరు రావు అని చెప్పిన కూడా పట్టుపట్టి కేసీ కెనాల్ కు నీరు తెప్పించారు, గడివేముల మండల సమస్యను గుర్తించి ఔటర్ రింగ్ రోడ్డు సాంక్షన్ చేయించారు, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిసి రోడ్లు శాంక్షన్ చేయించారు. అతివేగంగా ప్రజా సమస్యలు పరిష్కరించే ఘనత మన ఎమ్మెల్యే గౌరు చరితమ్మ కే దక్కుతుందన్నారు.

# రాజకీయాల్లో నవ విప్లవం రావాలి

**-యువతకు, మహిళలకు పెద్దపీట వేస్తూ 'జాగృతి' అడుగులు**

**కప్పాటి పాండురంగారెడ్డి పిలుపు**




**రంగారెడ్డి. జనవరి 28 . (నంది పత్రిక ):** సంకల్పం, సేవాభావం కలిగిన యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుంది" అని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు.బుధవారం జాగృతి నాయకులు కుమ్మరి శివశంకర్, ఉండెల బాబురావు తో కలసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన స్పందిస్తూ, యువతరం ముందుకు రావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు ఉండేవని, నేటి కాలంలో అవి కరువవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తరం మారుతున్న కొద్దీ కొత్త ఆలోచనలు, కొత్త ఆకాంక్షలు కలిగిన యువత రాజకీయాల్లోకి రావడం చారిత్రక అవసరమని తెలిపారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా పనిచేసే యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారానే భవిష్యత్ తెలంగాణకు బలమైన పునాదులు వేయగలమని, రేపటి తరానికి ఆదర్శంగా నిలవగలమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ విధానం ద్వారానే సామాజిక విప్లవం సాధ్యమని నమ్మి, కల్వకుంట్ల కవితమ్మ 'జాగృతి'ని రాజకీయ వేదికగా తీర్చిదిద్దుతున్నారని వెల్లడించారు.ఈ నూతన ప్రస్థానంలో యువతకు పెద్దపీట వేస్తూ, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ, ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన ఒరవడిని సృష్టించి, చరిత్రలో నిలిచిపోయేలా పనిచేయాలన్న కృత నిశ్చయంతో ఉన్నామని, ఈ సామాజిక, రాజకీయ యజ్ఞంలో యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పాండురంగారెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# డ్రైనేజీలో పిచ్చికారి ఒకవైపు. ఫాగింగ్ మరోవైపు.

**ముమ్మరంగా దోమల నియంత్రనా చర్యలు : ఈఓ అశ్విన్ కుమార్.**



**శిరివెళ్ల : (నంది పత్రిక)** శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో దోమల ఉధృతిని అరికట్టడానికి గ్రామపంచాయతీ నిత్యం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ అశ్విని కుమార్ పేర్కొన్నారు. ఒకవైపు డ్రైనేజీ కాలువల్లో దోమల నియంత్రణకు పిచికారి చేస్తూనే మరోవైపు ఫాగింగ్ మిషన్ ద్వారా పొగను వదులుతూ ఉన్నామని డిప్యూటీ ఎంపీడీవో ఈఓ అశ్విన్ కుమార్ తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రతి గ్రామంలో దోమల బెడద అధికంగా ఉన్నదని గ్రామ ప్రజలు సైతం అప్రమత్తంగా ఉంటూ కుటుంబాలు వ్యక్తిగతంగా తగిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. డ్రైనేజీ కాలువల్లో దోమలు ఉత్పత్తి అయ్యే లార్వాను సైతం అంతం చేసేందుకు తగిన చర్యలు చేపట్టామన్నారు. శిరివెళ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ నుండి మురుగునీటి కాలువల వద్ద మరియు రహదారులలో ఫాగింగ్ మిషన్ ద్వారా దోమలను నిర్మూలించే చర్యలు ముమ్మరంగా చేపట్టామని అన్నారు. గ్రామంలోని ప్రజలు నివాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువలు ఉండకుండా తగిన జాగ్రత్త వహించాలని పారిశుద్ధ్య నిర్వహణలో చెత్త చెదారం వీధులలో వేయకుండా గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు. దోమల ఉధృతి నియంత్రణపై శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ తీసుకుంటున్న చర్యల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పారిశుద్ధ్య కార్మికులు పేర్కొంటున్నారు.

# గ్రామ స్థాయిలో వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతం కు ప్రతి ఒక్కరు కృషి చేయండి

**వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భీంరెడ్డి**

**మంత్రాలయం న్యూస్ :** గ్రామ స్థాయిలో వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతం కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెట్నేహళ్లి గ్రామంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు గ్రామ కమిటీ ల నియామకం చేపట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కైవసం చేసుకోవాలని సూచించారు. 2029లో వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మన నియోజకవర్గం తరుపున ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే మంత్రి అయ్యే అవకాశం ఉందని అందరూ సమిష్టి కృషి తో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు , మాజీ సర్పంచ్ వెంకటేష్ , నాయకులు మల్లి , ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కుప్పంలో కలెక్టర్ అధికారులతో సమావేశం



**చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక )** జనవరి 28 కుప్పం మండలంలోని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ దూడి కడ కార్యాలయంలో బుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 30, 31వ కుప్పంలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లపై అధికారులకు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం శాంతిపురం మండలంలోని తుమ్మిసి సమీపంలో డొంకుమాకులపల్లి వద్ద ఏర్పాటు చేయనున్న హెలిపాడ్ వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. అలాగే కుప్పం టిడిపి నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు.

# ఓంకార పుణ్యక్షేత్రంలో బహిరంగ వేలం

**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 28 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో బుధవారం వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు. పుణ్యక్షేత్రంలో పాదరక్షలు భద్రపరచుకోవడానికి టెంకాయలు అమ్ముకునేందుకు గాను బహిరంగ వేలం పాటలను నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ నుండి 2027 సంవత్సరం మహాశివరాత్రి ప్రారంభమయ్యే ఐదు రోజుల ముందు వరకు కవులు కాలం ఉంటుందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలంపాటలు జరుగుతాయని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు పదివేల రూపాయలను డిపాజిట్లు చెల్లించి వేలం దక్కించుకున్న పిదప పూర్తి పైకాన్ని చెల్లించాలని లేనిపక్షంలో వేలాన్ని రద్దు చేస్తామని ఈవో నాగప్రసాద్ పేర్కొన్నారు.

# పదిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు : బిసి రాజారెడ్డి

**తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.4,00,000 లక్షల నగదు పురస్కారాలు బీసి రాజారెడ్డి**



**బనగానపల్లె జనవరి 28నందిపత్రిక** బనగానపల్లె నియోజకవర్గములోని పదో తరగతి విద్యార్థులు నంద్యాల జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధిస్తే విద్యార్థికి రూ.70,000 (డెబ్బై వేల రూపాయల) నగదు బహుమతి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.50,000 నగదు బహుమతి మరియు నియోజవర్గంలోని ఆయా పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ. 5000 నగదు బహుమతుల ప్రతిభ పురస్కారాలను నా తల్లిదండ్రులు క్రీ. శే బీసి గురెడ్డి, లక్షుమమ్మ దంపతుల జ్ఞాపకార్థం నగదు పురస్కారాలు అందజేస్తున్నట్లు రాజారెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని పదో తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థి ఉపయోగించుకొని పది పరీక్షలలో తమ ప్రతిభను కనపరచాలని బిసి రాజారెడ్డి అన్నారు. ఇది విద్యార్థులకు ఒక ప్రేరణగా ఉంటుందని అయన అన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకే ప్రతిభా పురస్కారాలు** ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా నగదు పురస్కారాలు అందజేయాలని నిర్ణయించినట్లు బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా నగదు పురస్కారాలు ప్రతియేటా అందజేస్తున్నామన్నారు. 2021 - 2022 విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు బిసి రాజారెడ్డి తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలలు, ఏపీ మోడల్ స్కూల్, ఉర్దూ పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లో చదువుతూ 10వ తరగతి ఫలితాల్లో ఆయా పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన వారికి రూ.5000 వేలు నగదు పురస్కారం అందించి సత్కరిస్తామన్నారు. నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయిలో ఒకే మార్కులు (ఫస్ట్ ర్యాంకు) ఒకరి కంటే ఎక్కువ మంది సాధించినా వారందరికీ కూడా నగదు ప్రతిభా పురస్కారం అందజేసి సత్కరిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని బిసి రాజారెడ్డి తెలిపారు. మాజీ రాష్ట్రపతి, ప్రముఖ సైంటిస్ట్ అబ్దుల్ కలాం , ఇంజనీర్ల పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఎంతోమంది ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. వారికి తన వంతు బాసటగా నిలిచేందుకు ఈ నగదు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నామని తెలిపారు. పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయి, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాల్లో నిలిచి నగదు పురస్కారాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎంలు పి. నాగపుల్లయ్య, రావీణ ఇస్మాయిల్, టీడీపీ నాయకులు బొబ్బల మహేశ్వరరెడ్డి, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, డి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- వైద్యాధికారి దీపానాగవేణి**





**కొత్తపల్లి – నంది పత్రిక :** విద్యార్థులు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారి దీపానాగవేణి సూచించారు. బుధవారం స్థానిక బీసీ హస్టల్ను తనిఖీ చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి' తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించాలన్నారు. ఏ చిన్న అనారోగ్యం వచ్చిన వెంటనే వైద్యశాలకు రావాలన్నారు. పిల్లలకు జ్వరం, నోప్పులు, డెంగ్యూ, మలేరియా జ్వరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అవసరమైన వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శ్రీరాములు నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిగ్రీ వరకు కష్టపడి బాగా చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, నంది పత్రిక......** విద్యార్థులందరూ డిగ్రీ వరకు కష్టపడి బాగా చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.బుధవారం పత్తికొండ మండల కేంద్రంలోని బిసి సంక్షేమ బాలికల వసతిగృహం ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం ఏమి పెట్టారని , భోజనం ఏ విధంగా ఉందని, టాయిలెట్ సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయని, కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. సమయము వృథా చేయకుండా 8 వ తరగతి నుండి డిగ్రీ వరకు కష్టపడి బాగా చదివి జీవితంలో మంచి ఉద్యోగం సాధించి స్థిరపడాలని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు.. వసతి గృహాల్లో చదువుకొని చాలా మంది గొప్ప గొప్ప స్థాయిలో స్థిరపడ్డారని, వారిని ఇన్స్పిరేషన్ గా తీసుకొని కష్టపడి చదువుకోవాలన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ఎట్టి పరిస్థితుల్లో చదువు విడవకూడదన్నారు.వసతి గృహంలోని వంట గదిని పరిశీలిస్తూ సాంబార్ ను రుచి చేస్తూ రుచి బాగుందని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కాంపౌండ్ వాల్ ప్యాచ్ వర్క్ లు చేయించాలని వసతి గృహం అధికారులు, బాలికలు కోరగా 10 రోజుల్లో కాంపౌండ్ వాల్ ప్యాచ్ వర్క్ లు చేయిస్తానని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.



# చిలకలడోనలో స్వచ్ఛ గ్రామము స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం

**-మంత్రాలయం ఎంపీడీవో నూర్జహాన్**

**మంత్రాలయం, జనవరి 28, :** మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో బుధవారం స్వచ్ఛ గ్రామం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని గ్రామ పంచాయితీ సెక్రెటరీ ఇస్రాత్ భాష, ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నూర్జహాన్ మాట్లాడుతూ, వాతావరణ కాలుష్యం నివారించుటకు గ్రామములో ప్రతి ఒక్కరు వ్యర్థాల నిర్వహణలో భాగస్వాములు కావాలి. గ్రామ ప్రజలు చెత్తను రోడ్లమీద గాని, డ్రైనేజీ లో గాని వేయరాదు. ఇంటిలోని చెత్త గాను తడి చెత్త గాను, పొడి చెత్త గాను విడివిడిగా సేకరించి గ్రామ పంచాయతీ వారిచే నియమించబడిన గ్రీన్ అంబాసిడర్ (హరిత రాయబారి )కు అందించాలని తెలిపారు. ఎస్సీ కాలానికి చెందిన ప్రజలు ఎన్ఏపీ స్కీం వాటర్ సప్లై పది రోజుల నుండి రావడంలేదని ,నీళ్లు త్రాగడానికి వాడుకోవడానికి చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు.కల్లు దేవ కుంట నుండి పైప్ లైన్ చిలకల డోన్ వరకు( జెడ్పి) 40లక్షలు నిధులతో వర్కు స్టార్ట్ చేశామని తెలిపారు.మరియు మండల నిధులతో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ, ఏఈ సాయి మాట్లాడి త్రాగునీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలతో మమేకమై గ్రామంలో సచివాలయ సిబ్బంది తస్ సంబంధాలు ఎలా ఉన్నాయి, గ్రామంలో ప్రతిరోజు చెత్త బండ్లు వస్తున్నాయా, ప్రతినెల పింఛన్ ఏడు గంటలకు సచివాలయ సిబ్బంది ఇవ్వటానికి వస్తున్నారా అని గ్రామ ప్రజలతో ఆరా తీశారు. గ్రామపంచాయతీ లో ఎలాంటి సమస్యలున్నా మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# సర్వేలను త్వరగా పూర్తి చేయాలి

**- జిఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో శర్మ**



**కొత్తపల్లి – నంది పత్రిక :** సచివాలయాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ సర్వేలను త్వరగా పూర్తిచేయాలని జిఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో శర్మ సూచించారు మంగళవారం మండలంలోని, గోకవరం, శివపురం, ముసలమడుగు, ఎర్రమటం గ్రామంలోని సచివాలయలను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర సర్వేలను తప్పులు దొరలకుండా త్వరగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు అలాగే సిబ్బంది ఎవరెవరు ఎంత మేరకు సర్వేలను పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు మిగతావారు ఇంకా మొదలు పెట్టకపోతే త్వరగా పూర్తి చేయాలని సూచించారు ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని అన్నారు

# భూముల అనుభవ దారులకు దృవీకరణ పత్రాలు ఇవ్వాలి

## తహసీల్దార్ తో రైతుల వినతి



మంత్రాలయం , న్యూస్ మండల కేంద్రంలోని మంచాల గ్రామ పరిధిలో గల భూములను సాగులో ఉన్న అనుభవ దారులకు దృవీకరణ పత్రాలు ఇవ్వాలని రైతులు తహసీల్దార్ కె రమాదేవికి విన్నవించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ను కలిసి మొర పెట్టుకున్నారు. ఇటీవల పట్టాదారు పుస్తకాలను రైతుల భూములను ఆన్లైన్లో నమోదు చేయవలసిందిగా ఆదోని సబ్ కలెక్టర్ గారికి పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో స్పందించిన తహసీల్దార్ 18 మంది రైతులకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో అనుభవంలో ఉన్న వారిని సర్వే చేసి గుర్తించి రిపోర్టర్ ఇవ్వాలని తహసీల్దార్ మండల సర్వేయర్ అశోక్ ను తహసీల్దార్ ఆదేశించారు. సర్వేయర్ రిపోర్ట్ ఆధారంగా పరిశీలిస్తామని రైతులకు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్రై జనార్ధన్ రావు విఆర్ఓ భీమనగౌడు రైతులు కామాటి రాఘన్న గనేకంటి రఘు వనికె గురురాజ పిల్లి భీమేష్ వీరయ్య శెట్టి అడివప్ప మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాగంటి లో బాల్యవివాహాల పై అవగాహన




బనగానపల్లె జనవరి 28నందిపత్రిక బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం లో ఈవో పాండురంగా రెడ్డి , చైర్మన్ మౌళీశ్వర రెడ్డి అధ్యక్షతన బాల్యవివాహాలపై వాటి చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలకు 18 సంవత్సరాలు నిండకుండా బాలురకి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం జరిపినట్లైతే అది బాల్య వివాహం అవుతుందని ఆలయంలో పనిచేసే ప్రతి ఒక్క సిబ్బందికి వీటిపై అవగాహన ఉండాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సోషల్ వర్కర్ ఓబులమ్మ, అవుట్ టచ్ వర్కర్ కుమారి, మహిళా సంరక్షణ కార్యదర్శి రూప, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు..

# వి బి జి రామ్ జీ చట్టం వద్దు ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎ చట్టం నే అమలుపరచాలి

## కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి



గోపవరం, జనవరి 28( నంది పత్రిక): బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం లోని బ్రాహ్మణ పల్లె గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య ఆధ్వర్యంలో విబి జీ రామ్ జి చట్టం వద్దు (ఎం జీ ఎన్ ఆర్ ఇ జీ ఏ) చట్టం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి తీర్మానించారు ఈ కార్యక్రమంలో బద్వేల్ టౌన్ అధ్యక్షుడు నరసింహ , బద్వేల్ మండల పార్టీ సుధాకర్ రెడ్డి , కాంగ్రెస్ మహిళా నాయకురాలు సుభాన్ బీ, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇష్టపడి చదివితే విజయం మీదే.. బ్రహ్మానంద చారి



బనగానపల్లె జనవరి 28నందిపత్రిక చదువు మీద శ్రద్ధతో ఇష్టపడి చదివితే విజయం మీదేనని బ్రహ్మానందచారి అన్నారు. బుధవారం బనగానపల్లె మండలం రామతీర్థం జిల్లా పరిషత్ పాఠశాల యందు జెకె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో పొద్దుటూరు పట్నానికి చెందిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు లాయర్ చక్రవర్తి సహకారంతో మొదటి ర్యాంకు వంద సూత్రాలు ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ రచించిన పుస్తకాల పంపిణీ చేసి పరీక్షల్లో విజయం ఎలా సాధించాలి అని అంశంపై సదస్సు నిర్వహించడం జరిగినది మొదట ఈ సదస్సును ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ ఇష్టపడి చదివితే విజయం మీదేనని స్వామి వివేకానందుడు నీ విజయానికి నువ్వే కర్తవు నీ పతనానికి నువ్వే కర్తవంటాడని భోజనం చేస్తే నీకు ఆకలి తీరుతుంది దెబ్బ తగిలితే నువ్వే బాధపడతావ్ ఈరోజు విద్యార్థి చదువుకుంటే రేపటి విజయం మీది ఈరోజు నిర్లక్ష్యం చేస్తే జీవితం కష్టమై అవుతుందని ఇది విద్యార్థులు అర్థం చేసుకొని రేపు వాయిదా వేయకుండా చదవాలని టైం యొక్క విలువ బ్రహ్మానంద చారి వివరించారు పాఠశాల హెచ్ఎం సురేంద్రబాబు మాట్లాడుతూ మొదటి ర్యాంకుకు వంద సూత్రాలు మా పాఠశాల విద్యార్థులకు ఇవ్వడం చాలా సంతోషమని కార్యక్రమం దాతైన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు లాయర్ చక్రవర్తికి కృతజ్ఞతలు తెలిపారు విద్యా విశిష్టతను వివరించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్ ఏం బద్రి నారాయణ నాగ పుల్లమ్మ ఎస్ సుమలత పలుకూరు కరెంట్ రాజు వారు పాల్గొన్నారు అనంతరం విద్యార్థులకు మొదటి ర్యాంకు వంద సూత్రాలు యండమూరి వీరేంద్రనాథ్ రచించిన పుస్తకాలు పంపిణీ చేశారు

# నేడు భీష్మ ఏకాదశి

మాఘ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశినే జయ ఏకాదశి అని పిలుస్తారు. గురువారం నాడు భీష్మ ఏకాదశి. ఇదే రోజున రవి యోగం కూడా ఏర్పడుతోంది. ఈశుభ దినాన గంగానదిలో స్నానం చేయడం శుభప్రదంగా భావిస్తారు. అంతేకాకుండా రోజంతా ఉపవాసం ఉండి శ్రీహరిని పూజించడం వల్ల మేలు జరుగుతుంది. ఏకాదశి వ్రతాన్ని ఆచరించడం వల్ల కష్టాలు, చింతలన్నీ తీరిపోతాయి. భీష్మ ఏకాదశి లేదా జయ ఏకాదశి అనేది హిందు సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన ఏకాదశి తిథి. అంపశయ్యపై ఉన్న భీష్ముడు ఈరోజున కృష్ణుడుని స్తుతించి మోక్షం పొందడం వల్ల దీనికి భీష్మ ఏకాదశి అని పేరు. భీష్మపితామహుడు ఇదే రోజున పాండవులకు చేసిన మహోపదేశం శ్రీ విష్ణు సహస్ర నామం. కాబట్టి ఈ భీష్మ ఏకాదశి తిథి రోజే శ్రీ విష్ణు సహస్రనామం జయంతిని కూడా జరుపుకుంటారు. అంపశయ్యపై ఉన్న భీష్మ పితామహుడు ఈ ఏకాదశి రోజున పాండవులకు శ్రీ విష్ణు సహస్రనామం అందించాడని పురాణ ప్రతీతి. అలాగే భీష్మ పితామహుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో తన ప్రాణాలను వదిలి మోక్షం పొందిన రోజు కాబట్టి దీనిని భీష్మ ఏకాదశి అంటారు. ఇది ఉత్తరాయణ పుణ్యకాలంలో వస్తుంది.

# సుండిపెంట చెంచుకాలనీలో పర్యటించిన ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి





నంద్యాల సిటీ బ్యూరో జనవరి 28 ( నంది పత్రిక ) నంద్యాల జిల్లాలోని సుండిపెంట చెంచుకాలనీలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి బుధవారం పర్యటించారు. నంద్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. సుధాకర్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. వెంకట శివప్రసాద్ లతో కలిసి ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి నంద్యాల జిల్లాలోని సుండిపెంట చెంచుకాలనీలో పర్యటిస్తూ కాలనీవాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తమ కాలనీలో కొన్ని గృహాలకు విద్యుత్ సర్వీసులను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులను కూడా మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ గృహ, వ్యవసాయ విద్యుత్ సర్వీసులను త్వరితగతిన మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కాలనీలో విద్యుత్ సరఫరా తీరుపై కాలనీవాసులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. కాగా, నంద్యాల జిల్లా, శ్రీశైలం ప్రాజెక్టు సుండిపెంటలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి మంగళవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి, వారి అభిప్రాయాలను తెలుసుకుని, వారికి సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యార్థులు తమ అభిరు చులకు అనుగుణంగా తమకు తాము లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యాన్ని చేరుకు నేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. వెంకట శివప్రసాద్, ప్రిన్సిపాల్ ఎస్. అమృత కుమార్, వైస్ ప్రిన్సిపాల్ యం. చంద్రమౌళి, వార్డెన్ ఎస్.ఎస్. సూర్యం పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వానికి బ్రాహ్మణుల పట్ల స్పష్టమైన బాధ్యత





కర్నూలు నంది పత్రిక.....కల్తీ మచ్చను కడిగి వేయడానికి,భక్తుల నమ్మకాన్ని తిరిగి నిలబెట్టడానికి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాం ప్రసాద్ ఆలయ శుద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.తిరుమల తిరుపతి దేవస్థానాలులోని ప్రసాద పవిత్రతపై వచ్చిన ఆరోపణలుఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు ఇది దైవ విశ్వాసంపై జరిగిన దాడి.ఈ అంశాన్నిఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్రాజకీయ కోణంలో కాకుండాధర్మ పరిరక్షణ కోణంలోనే చూస్తోందనిచైర్మన్ బుచ్చిరాం ప్రసాద్ స్పష్టంగా తెలిపారు.ప్రజలకు స్పష్టంగా గుర్తుండాలి .నారా చంద్రబాబు నాయుడు పాలనలోటిడిడిఅంటే క్రమశిక్షణ, పవిత్రత, పారదర్శకత.ప్రసాదం విషయంలో ఎక్కడా రాజీ లేదు.వ్యవస్థ పనిచేసింది. బాధ్యత కనిపించింది.కానీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనలోఏం జరిగింది?ప్రసాద పవిత్రతపై అనుమానాలు.కల్తీ మచ్చలు.భక్తుల మనోభావాలపై తీవ్ర నిర్లక్ష్యం.ఇది యాదృచ్ఛికం కాదు.ఇది పాలనా అహంకారానికి వచ్చిన ఫలితం.దేవుడి పేరుతో అధికారాన్ని ఆస్వాదించినవారుదేవుడి ప్రసాద పవిత్రతను కాపాడలేకపోయారు.ఈ రోజు జరుగుతున్న ఆలయ శుద్ధి కార్యక్రమంఎవరి తప్పును దాచేందుకు కాదు ఎవరి వైఫల్యాన్ని ప్రజల ముందు బయటపెట్టేందుకే.జగన్ పాలన మౌనంగా ఉంటే,చంద్రబాబు పాలన బాధ్యతను గుర్తు చేసింది.ఇదే రెండు పాలనల మధ్య స్పష్టమైన తేడా.దోషులు ఎవరో తేలాలి.బాధ్యత ఎవరిదో చెప్పాలి.

**ప్రజలకు సమాధానం ఇవ్వాలి.** ఇది రాజకీయ ఆరోపణ కాదు.ఇది ప్రజల విశ్వాసం తరఫున వేసిన ధర్మం వైపు ఎవరు ఉన్నారోఈ ఆలయ శుద్ధి కార్యక్రమమే చెబుతోంది.భక్తులు చూస్తున్నారు. రాబోయి రోజులలో ప్రజలే మళ్ళీ నీకు బుద్ధి..చెప్పుతారు అని అన్నారు."ఈ కార్యక్రమం అనంతరం, చైర్మన్ గారు అపరకర్మల భవనాన్ని సందర్శించి, అక్కడి వసతులు మరియు ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వానికి బ్రాహ్మణుల పట్ల స్పష్టమైన బాధ్యత ఉందని, బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా తగిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి అక్కడి పనితీరును సమీక్షించి, దరఖాస్తులు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులతో చర్చించారు."

# భీష్మ ఏకాదశి కార్యక్రమాన్ని విజయవంతం చేయండీ

## - శ్రీ శారద జ్ఞాన పీఠాధిపతులు శివయోగేంద్ర సరస్వతి స్వామి



కొత్తపల్లి – నందిపత్రిక ఈ నెల 31. ఫిబ్రవరి నెల 1వ తేదీలలో కొలనుభారతి క్షేత్రంలో నిర్వహించే 67వ భీష్మ ఏకాదశి కార్యక్రమాన్ని భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కాకనూరు శారదా పీఠం శ్రీ శారద జ్ఞాన పీఠాధిపతులు శివయోగేంద్ర సరస్వతి స్వామి అన్నారు. బుధవారం కొలనుభారతి క్షేత్రాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్గురువు సరస్వతి నారాయణస్వామి ఆశీస్సులతో ప్రతి ఏటా కొలనుభారతి క్షేత్రంలో కాకానూరు శారదపీఠం ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. అందులో భాగంగానే ఈనెల 31, వచ్చేనెల 1 వతేదిలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. 31 వతేదిన సాయంత్రం ప్రదోశ కాలములో అమ్మవారికి విశేషముగా మంగళవాయిద్యాలతో అమ్మవారికి కొలువు, అర్చన, వేదపారాయణం, మహామంగళ హారతీ, తీర్థప్రసాదములు నిర్వహిస్తామన్నారు. రాత్రి చెక్కభజన కార్యక్రమం, మహిళలచే కోలాటం, అనంతరం స్వామిజీలచే ఉపన్యాస కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 1 వతేదిన భీష్మ ఏకాదశి సందర్భంగా అమ్మవారికి మంగళవాయిద్యాలతో మేలుకొలుపు, పంచామృత అభిషేకం, అలంకరణ, మహానివేదన, శ్రీ లక్ష్మీ గణపతి హోమము, శ్రీ చండీ హోమము, శ్రీ మహాసరస్వతి హోమము, అనంతరం తీర్ధ ప్రసాద వితరణ. అన్నప్రసాదాలు నిర్వహిసామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

# రైతులకు నోటీసులు ఇచ్చిన తర్వాతనే సర్వేకు వెళ్లాలి

## పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో మంచి స్థానంలోకి రావాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు నంది పత్రిక... ...రైతులకు నోటీసులు ఇచ్చిన తర్వాతనే సర్వేకు వెళ్లాలని పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో మంచి స్థానానికి రావాలని పత్తికొండ రెవెన్యూ డివిజన్ సర్వే సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి. ఆదేశించారు. బుధవారం పత్తికొండ టిటిడి ఫంక్షన్ హాల్ లో పత్తికొండ రెవిన్యూ డివిజన్ కు చెందిన తహసీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సర్వేకు వెళ్లే ముందు సంబంధించిన వ్యక్తులకు కచ్చితంగా సర్వేకు సంబంధించిన నోటీసులు అందించాలన్నారు. నిర్ణీత సమయానికి సర్వేకు వెళ్లాలని, సర్వే చేసిన తర్వాత సంబంధించిన రిపోర్టును ఇచ్చి ఫోటో తీసుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, డబ్బు వసూలు చేయకూడదని జిల్లా కలెక్టర్ మండల సర్వేయర్లు , వీఆర్వోలు , విలేజ్ సర్వేయర్లు తదితరులను ఆదేశించారు. ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ లో ఈ అంశంపై పై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... ఒకసారి నోటీసు ఇచ్చి సర్వేకు వెళ్లకపోతే , రెండోసారి తప్పకుండ నోటీసు ఇచ్చి మాత్రమే సర్వేకు వెళ్లాలని ఆదేశించారు. ఇచ్చిన నోటీసు ప్రకారం అదే తారీఖున ఖచ్చితంగా సర్వే కు వెళ్లాలని ఆదేశించారు. నిబంధనలకు మేరకు పని చేయకపోతే వారిపై చర్యలు తప్పవని, నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని జేసీ ఆదేశించారు. సమావేశం లో పత్తికొండ ఆర్డిఓ భరత నాయక్ , తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్ , పత్తికొండ రెవిన్యూ డివిజన్ కి చెందిన సర్వేయర్లు , వీఆర్వోలు , విలేజ్ సర్వేయర్లు మొదలగు సిబ్బంది హాజరయ్యారు.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలి

## డిడిసి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, జనవరి 28(నంది పత్రిక): డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్యాధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కలెక్టరేట్లోని తమ ఛాంబర్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం కింద వైద్యాధికారులతో డిడిసి(జిల్లా డిసిప్లైనరీ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా వైద్య అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు. అలా చేయని యెడల పదింతల వరకు అపరాధ రుసు విధించడం తోపాటు ఆసుపత్రి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఇందులో ముఖ్యంగా కన్సల్టేషన్ చార్జీలు, ఇన్వెస్టిగేషన్ కు, ఎమర్జెన్సీ సేవలు పూర్తి ఉచితంగా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయానంద,శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మహాలక్ష్మి, కెవిఎస్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రసన్న వెంకటేశ్వర స్వామి 12వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి దంపతులు



పోరుమామిళ్ల, జనవరి 28 (నంది పత్రిక ): పోరుమామిళ్ల మండలం కాలువకట్ట తిరుమలగిరిలో వెలసిన శ్రీ మదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, శ్రీ లక్ష్మీదేవిగోదాదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ద్వాదశ (12వ) వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తన సతీమణి తులసమ్మతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాస్త్రోక్తంగా నిర్వహించిన స్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవంలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం వేద పండితులు దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య చిత్రపటాన్ని బహుమతిగా అందించారు. అలాగే పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని కోరుతూ భక్తిపూర్వకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్స్ విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి తులసి సురేష్, నారాయణ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సత్యనారాయణ, తిరిగేలయ్య, సుధాకర్, ఓబయ్య, సురేష్ బాబు, వరప్రసాద్, వెంకటసుబ్బయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ఫిర్యాదుదారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్

**పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులను మరింత నాణ్యతతో పరిష్కరించాలి..**
**పరిష్కరించిన ఫిర్యాదులే మరల ప్రారంభించడం అంటే అధికారులు చేసిన పరిష్కారాన్ని ప్రశ్నించుకోవాలి...**
**ప్రజల సమస్యలను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అధికారులు కృషి చేయాలి..**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 28, నంది పత్రిక.** ప్రజల స్థానంలో మనమే ఉంటే సమస్యను ఎలా పరిష్కరించుకోవాలని ఆలోచన చేస్తామో అదే రీతిలో పి జి ఆర్ ఎస్ సమస్యలను కూడా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదులపై లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలకు అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. పాలకొల్లు మండలం అరట్లకట్ల గ్రామ నివాసి చోప్పుల లక్ష్మీకాంతం, పెంటపాడు గ్రామం మహమ్మద్ జెరీనా, కవిటం గ్రామం కోట వెంకట గోవింద సత్యనారాయణ, పెనుగొండ గ్రామం సత్తి సీతాదేవి, అత్తిలి గ్రామం కానుమిల్లి విజ్ఞ కిషోర్ లతో స్వయంగా ఫోన్ చేసి పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో అర్జీదారులకు వేగవంతమైన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వారితో మమేకమై వారి సమస్యను పూర్తిగా విని పరిష్కారం చేయాలని సూచించారు. కింది స్థాయి సిబ్బందికి అప్పగించి ఏదో ఒక సమాధాన్ని ఎట్టి పరిస్థితుల్లో పంపించవద్దని, కొంచెం సమయం ఫిర్యాదులకు కేటాయించి నాణ్యతగా పరిష్కరించాలని తెలిపారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరల అదే ఫిర్యాదు పై ప్రజలు రావడం సమంజసం కాదని, వారికి మనకి సమయం కూడా వృధా అవుతుందని గమనించాలన్నారు. మంచి పరిష్కారం మంచి అధికారిగా



గుర్తింపు తెస్తుందని, ఇది చిరస్థాయిగా నిలుస్తుంది అన్నారు. పి.జి.ఆర్.ఎస్ పరిష్కారాల్లో అలసత్వం వహించే అధికారులకు షోకాజ్ నోటీసులను జారీ చేయాలని డిఆర్ఓను ఆదేశించారు.

ఈ సందర్భంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి ఉన్నారు.

# జిల్లాలో అప్సడా రిజిస్ట్రేషన్స్ ఈ నెలాఖరు నాటికి నూరు శాతం పూర్తి కావాలి.

**ఆక్వా సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్న మండలాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి.**
**అప్సడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో క్షేత్రస్థాయిలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు ఉంటాయి. - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 28 నంది పత్రిక** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అప్సడా రిజిస్ట్రేషన్ల పై మత్స్య శాఖ అధికారులు, ఎఫ్ డి ఓ లు, ఎండివోలతో మండలాలు వారిగా గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో 1,31,436 ఎకరాలలో ఆక్వాసాగు జరుగుచున్నదని, ఇప్పటివరకు 66,340 ఎకరాల విస్తీర్ణంలో అప్సడా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం జరిగిందని, 39,413 ఎకరాలు అప్సడాలో రిజిస్టర్ కావలసి ఉందన్నారు. ఈ నెలాఖరు నాటికి నూరు శాతం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేయించాలని మత్స్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ కారణాల దృష్ట్యా 25,315 ఎకరాల రిజిస్ట్రేషన్లకు అవకాశం లేదన్నారు. చెరువులు, రొయ్యల సాగు రైతులు అందరూ వెంటనే అప్సడాలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల ద్వారా చట్టబద్ధ అనుమతి, ప్రభుత్వ పథకాలలబ్ధి, వివాదాల నివారణ వంటి ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ ఆక్వా సాగు విస్తీర్ణం ఉన్న ఆకివీడు, భీమవరం, గణపవరం, మొగల్తూరు, నరసాపురం, కాళ్ళ, వీరవాసరం మండలాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రైతులు రిజిస్ట్రేషన్లు చేయించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులను తక్షణ రిజిస్ట్రేషన్ల కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులు ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ సురేష్, సహాయ సంచాలకులు ఎల్ఎల్ రాజు, ప్రసాద్, ఎంపీడీవోలు, ఎఫ్ డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ దారణ ప్రాణాలకు రక్షణ కవచంలా నిలుస్తుంది





**హెల్మెట్ పెట్టుకొని వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయి**
**వాహన చోధకులు విధిగా సీట్ బెల్ట్ ధరించాలి ...**
**రాష్ట్ర శాసన సభాపతి రఘురామకృష్ణరాజు**
**ప్రతి ఒక్కరూ రహదారుల భద్రతపై అవగాహన కలిగి ఉండాలి**
**హెల్మెట్, సీటు బెల్టు మీ కుటుంబానికి రక్షణ కవచం**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 28 నందిపత్రిక** హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా వాహనాలను నడిపే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని జరిమానాలు విధించాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. జాతీయ భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పోలీస్, రోడ్డు ట్రాన్స్పోర్ట్ శాఖల ఆధ్వర్యంలో బుధవారం జువ్వలపాలెం రోడ్డు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో రాష్ట్ర ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వయంగా బైక్ నడిపి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వీరితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు, పట్టణలోని డాక్టర్లు, లాయర్లు, జొమోటో, సిగ్గి ఫుడ్ డెలివరీ బాయ్స్, తదితరులు జువ్వలపాలెం రోడ్డు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ హెల్మెట్, సీట్ బెల్టు పెట్టుకోకుండా వాహనములు నడిపే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని జరిమానాలు విధించాలని అన్నారు. జనవరి మాసం అంతా సడక్ సురక్ష జీవన రక్ష పేరుతో రోడ్ సేఫ్టీ లైఫ్ సేఫ్టీ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఈరోజు అధికారికంగా జువ్వలపాలెం రోడ్డు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున నిర్వహించిన అవగాహన బైక్ ర్యాలీలో పాల్గొనటం జరిగిందని అన్నారు. చాలామంది హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్నారన్నారు. హెల్మెట్ తో పాటు సీటు బెల్టు ధరించేలా అవగాహన కల్పించాలన్నారు. ఎవరయితే రూల్స్ ను అతిక్రమిస్తారో వారిపై చర్యలతో పాటు పెనాల్టీ విధించాలని పోలీస్ శాఖకు సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ బైకు నడపటం అరికట్టాలన్నారు. పెనాల్టీ అంటే డబ్బులు వసూలు చేయటం అని కాకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆన్నారు. హెల్మెట్ పెట్టుకోని వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకునే విధంగా పబ్లిక్ ఫోటో తీసి పెట్టేలా ఒక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు రాష్ట్ర ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు సూచించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వాహన చోధకులు నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలతో కుటుంబాలకు తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నారని రహదారుల భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రహదారి ప్రమాదాల కారణంగా ప్రతి సంవత్సరం అనేకమంది అమాయకులు ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రమాదాలను నివారించాలంటే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరి హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ ను వినియోగించి వారి గమ్యాన్ని క్షేమంగా చేరుకోవాలని అన్నారు. కంగారు కంగారుగా ప్రయాణాలు చేసి విలువైన ప్రాణాలు కోల్పోవద్దని సూచించారు. రోడ్ సేఫ్టీ అనేది ఒక్క రోజుతో పరిమితం కాకూడదన్నారు. ప్రజలు కూడా దీనిపై అవగాహన కలిగి భాగస్వాములు కావాలన్నారు. 2025 సంవత్సరంలో జిల్లాలో 2009 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి ఆదరణ కల్పించేవారు లేకపోతే ఆ కుటుంబం దిక్కు లేని వారు అవుతారని, రోడ్డున పడతారని అన్నారు. ముఖ్యముగా ద్విచక్ర వాహనాలపై వెళ్లే మహిళలు వస్త్రధారణ వలన ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా, రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి పౌరుడి బాధ్యత కీలకము అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అప్పుడే ప్రమాదాలు తగ్గించగలుగుతామని అన్నారు ద్విచక్ర వాహనాలు మీద ప్రయాణాలు చేసేవారు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు మీద వెళ్లేవారు సీట్ బెల్ట్ ను ధరించాలని సూచించారు. మద్యం సేవించి, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని అన్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపటం చాలా ప్రమాదకరమని అన్నారు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని అన్నారు ముఖ్యముగా తల భాగంలో దెబ్బలు తగిలితే కోలుకోవడం కష్టమవుతుందని అందు కారణంగా తలకు రక్షణగా హెల్మెట్ ఉండటం చాలా ఉత్తమమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా రోడ్డు భద్రత శాఖ అధికారి కృష్ణారావు, ఆర్టీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డీఎస్పీ రఘువీర్, మున్సిపల్ కమిషనర్ ఎం.రామచంద్రారెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పట్టణంలో డాక్టర్లు, లాయర్లు, ఫుడ్ డెలివరీ పార్టనర్స్, పాల్గొన్నారు.





# ఎస్ఎస్సి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలి :జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 28 నంది పత్రిక** జిల్లాలో ఎస్ఎస్ సి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యా శాఖాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ఎస్ఎస్ సి పరీక్షల సన్నద్ధత, 100 రోజుల ప్రణాళికలపై ఉపాధ్యాయులు, బుధవారం ఎం ఈ ఓలు, విద్యా శాఖాధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫెరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎస్ఎస్ సి పరీక్షలలో జిల్లా నూరు శాతం ఉతీర్ణత సాదించేందుకు జిల్లాలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రధాన ఉద్దేశ్యమని, ఉపాధ్యాయులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఇంతవరకు 56 రోజులు పూర్తి అయిందని, తరగతుల వారీగా విద్యార్థుల విద్యా సామర్థ్య స్థాయిలు తెలుసు కుని, విద్యార్థులు ఏ సబ్జెక్టు లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఆయా సబ్జెక్టుల బోధనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మిగిలిన 46 రోజులు విద్యార్థులు కష్టపడి విద్యాభ్యాసం చేసేలా పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. విద్య ప్రాధాన్యత పట్ల, విద్యా ద్వారా ఉన్నతస్థాయికి ఏ రకంగా చేరుకోవచ్చో అనే అంశాలపై విద్యార్థులలో ప్రేరణ కలిగిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. నూరు శాతం అత్యుత్తమ ఫలితాలు సాదించేందుకు కృషిచేసిన పాఠశాలలను సత్కరిస్తామన్నారు. పరీక్షలకు సన్నద సమయంలో విద్యార్థినీ, విద్యార్థులలో ఎటువంటి ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు చూడాలన్నారు. డీ ఈ ఓ వెంకటలక్ష్మమ్మ, ఎంఈ ఓ లు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఒకరోజు ముందుగానే జనవరి 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

**జిల్లాలో 2,24,521 మంది లబ్ధిదారులకు ప్రయోజనం**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.**



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 28 నంది పత్రిక** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి ఒకటికి బదులుగా ఒక్కరోజు ముందుగానే జనవరి 31న పింఛన్లను అందజేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం వచ్చినందున పెన్షన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించిన డబ్బులు బ్యాంకు నుండి విత్ డ్రా, తదితర పనులను జనవరి 30 నాటికి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,24,521 మందికి సామాజిక పింఛన్లను సచివాలయం సిబ్బంది లబ్ధిదారుల ఇంటింటికి స్వయంగా వెళ్లి పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. పింఛన్లు పంపిణీ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, గౌరవంగా పింఛన్లను అందించాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు తీవ్రంగా ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులకు ఏమైనా సమస్య ఉంటే వెంటనే జిల్లా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ దృష్టి తీసుకురావాలని తెలిపారు.

# ఇయూ ఒప్పందంతో - ఆక్వారంగానికి ఎంతో మేలు

ఈయూతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో తెలుగు రాష్ట్రాల్లోని పలు రంగాలకు ప్రయోజనం దక్కనుంది. ఈయూ దేశాల్లో సుంకాలను గణనీయంగా తగ్గించడంతో ఇక్కడి నుంచి ఎగుమతులు పెరగనున్నాయి.

తెలంగాణకు సంబంధించి కీలకంగా ఉన్న ఫార్మా, ఎలకట్రానిక్స్, ఇంజనీరింగ్ పరికరాలు, వస్త్ర పరిశ్రమలకు.. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి చేపలు, రొయ్యలు, ఇతర సముద్ర ఉత్పత్తులు, రసాయనాలు, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు ప్రయోజనం కలగనుంది.

అంతేగాకుండా ఇరు రాష్ట్రాల్లోని ఫార్మా సంస్థలకు మందుల ముడి పదార్థాలు యూరోపియన్ దేశాల నుంచి తక్కువ ధరకే అందుతాయి. ప్రధానంగా ఇంతకాలం అమెరికా సుంకాలతో ఆక్వా రంగం కుదేలయ్యింది. ఇప్పుడు చేపలు, రొయ్యలు, ఇతర సముద్ర ఉత్పత్తులను మనం స్వేచ్ఛా ఎగుమతి

చేసుకునే వీలు కలుగుతుంది. ఈ ఒప్పందంతో ఎపికి లబ్ది చేకూరుతుందని ఇక్కడి నేతలు అంటున్నారు.

# కోపల్లె వంతెన నిర్మాణ పనులు నేడే (జనవరి 29) ప్రారంభం

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 28 నంది పత్రిక** రూ.12 కోట్ల వ్యయంతో నిర్మాణం తలపెట్టిన కాళ్ల మండలం కోపల్లె బ్రిడ్జికి ఇటీవల రాష్ట్ర మంత్రులు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించిన పనులను జనవరి 29 నుండి ప్రారంభించడం జరుగుతుందని, పాత బ్రిడ్జిని తొలగించి తాత్కాలికంగా డైవర్షన్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, ఈ రోడ్డులో లైట్ వెహికల్స్ మాత్రమే అనుమతించడం జరుగుతుందని స్పష్టం చేశారు. హెవీ వెహికల్స్ నేషనల్ హైవే మీదుగానే వెళ్లాలని సూచించారు. ఈ మార్పులను వాహనదారులు గమనించి సహకరించాలన్నారు.

# "సంపూర్ణత అభియాన్ - 2.0" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్. చెరుకూరి ఫిబ్రవరి 2న జిల్లా కేంద్రంలో కార్యక్రమ ప్రారంభోత్సవం ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు మూడు నెలల పాటు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు



**కడప, చీఫ్ బ్యూరో జనవరి 28 నంది పత్రిక** : ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో భాగంగా.. ఫిబ్రవరి 2వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న "సంపూర్ణత అభియాన్ - 2.0" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో "సంపూర్ణతా అభియాన్ 2.0" కార్యక్రమ ప్రారంభోత్సవ సన్నాహాలు, ఆకాంక్ష జిల్లా, బ్లాకులలో కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... "సంపూర్ణతా అభియాన్ 2.0" ఫోకస్ ఇండికేటర్లయిన ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం మరియు సంబంధిత రంగాల సేవలలో మెరుగుదల కోసం ఆయా ఇండికేటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో ఆకాంక్ష జిల్లా మరియు ఆకాంక్ష బ్లాకుల స్థాయిలో ఆయా ఇండిక్టేటర్లలో సేవల మెరుగుపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలను తప్పకుండా భాగస్వామ్యం చేయాలన్నారు.

గత ఏడాది జిల్లాలో చేపట్టిన "సంపూర్ణతా అభియాన్ 1.0" కార్యక్రమాన్ని నీతీ ఆయోగ్ సూచించిన...

1) వైద్యం మరియు ఆరోగ్య రంగంలో ప్రెగ్నన్ట్ ఉమెన్ సమస్యలు 2) బాలింత తల్లుల పోషకాహార సమస్యలు.

3) ఎడ్యుకేషన్ లో మౌలిక సదుపాయలు.

4) వ్యవసాయములో సాయిల్ హెల్త్ కార్డులు పంపిణి.

5) గ్రామీణాభివృద్ధి రంగాలలో వాఎ+టా గ్రూపులకు బ్యాంకు రుణాలు అందజేయుట... మొదలైన ప్రమాణికాల్లో జిల్లాలో 100% పైగా ఆకాంక్ష జిల్లాల లక్ష్యాన్ని సంతృప్తి కరంగా అధిగమించగలిగామన్నారు. అదే స్ఫూర్తితో "సంపూర్ణతా అభియాన్ 2.0" కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు.. ఆకాంక్ష జిల్లా, బ్లాకులకు కలిపి కడప జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 2వ తేదీన "సంపూర్ణత అభియాన్ - 2.0" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభోత్సవం చేసేందుకు ఏర్పాట్లు సన్నద్ధం చేయాలన్నారు.నీతీ ఆయోగ్ చేపట్టిన "సంపూర్ణత అభియాన్ 2.0" ముఖ్య ఉద్దేశ్యం మేరకు 6 అంశాల్లో రానున్న మూడు నెలల కాలంలో (ఫిబ్రవరి 2026 నుండి ఏప్రిల్ 2026 వరకు) 100% సంతృప్తికర స్థాయిలో జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి హాజరతయ్య, ఏడిపి నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఐసిడిఎస్ పిడి రమాదేవి, నైపుణ్య శిక్షణ జిల్లా కో ఆర్డినేట్ వినీల్ కుమార్, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్ శ్రీకాంత్, జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాసు పుస్తకాలు తప్పు లు ఏమైనా ఉంటే పరిశీలించుకుని వాటిని సరిచేసుకోవాలి:

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం పాలకోడేరు: చీఫ్ బ్యూరో జనవరి 28, నంది పత్రిక** రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఉన్న వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు పట్టాదారు పాసుపుస్తకాలు తప్పులు ఏమైనా ఉంటే పరిశీలించుకుని వాటిని సరి చేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామ సచివాలయంలో రైతులతో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పట్టాదారు పాసు పుస్తకంలో తప్పులు సరిచేసుకోవడంలో పలు సూచనలను, సలహాలను రైతులకు వివరించారు. ప్రతి రైతు తన హక్కులను కాపాడుకోవడానికి భూ రికార్డులు సరి చూసుకోవడం ఒక కీలక బాధ్యతని అన్నారు. అందుకోసం అధికారులు పూర్తిగా సహకరిస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి విస్తీర్ణం, సర్వే నంబర్, ఖాతాదారు పేరు, ఆధార్ నంబర్, పంట వివరాలు, బ్యాంకు ఖాతా వంటి అంశాల్లో చిన్న తప్పులు కూడా రైతులకు నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, భూ సంబంధిత లావాదేవీలు అన్నీ పట్టాదారు పాస్ పుస్తకం ఆధారంగానే జరుగుచున్నందున, పాస్ పుస్తకాల్లోని వివరాలు పూర్తిగా సరైనవిగా ఉండటం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ ఎన్.విజయలక్ష్మి, డి.టి రఘు, ఆర్.ఐ రాఘవ రాజు, వీఆర్వో కృష్ణంరాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫేజ్ - 4 రీ సర్వేను ప్రభుత్వం నిర్దేశించిన కాలవ్యవధిలో పూర్తిచేయాలి.

## ఫిబ్రవరి 2 నుండి 9 వరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి సమాయత్తం కావాలి. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 28 నంది పత్రిక** కలెక్టరేట్ ఛాంబర్ నుండి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, రీ సర్వే, సుమోటో కాస్ట్ వెరిఫికేషన్, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ అంశాలపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2 తేదీ నుండి 9వ తేదీ వరకు 14 గ్రామాలలో 10,777 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేయవలసి ఉందని, ఇప్పటివరకు 5,853 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. మిగిలిన పాస్ పుస్తకాలు కూడా పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాల ముద్రణలో చిన్న తప్పు కూడా దొర్లకొండ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ సమయంలో ప్రతి రైతుతో వ్యక్తిగతంగా మాట్లాడి వివరాలు అన్నీ సంతృప్తికరంగా ఉన్నది,లేనిది తెలుసుకోవాలన్నారు. మార్చి నెలలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయు 12 గ్రామాలలో 12,753 ఖాతాలు ఉన్నాయని వాటిని పరిశీలించి, లోపాలను సవరించి మార్చి 2 నుండి 9 వ తేదీ వరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేయడానికి ఇప్పటి నుండి సమాయత్వం కావాలన్నారు. ఫేజ్ -3 రీ సర్వే గ్రౌండ్ ట్రూథింగ్ ముఖ్య ఘట్టం పూర్తయింది అన్నారు. ఫేజ్ - 4 కు సంబంధించి రీ సర్వే జరుగుతున్న 24 గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన కాలవ్యవధిలో రీ సర్వే పూర్తిచేయాలని మండల, గ్రామ సర్వేయర్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత ఆర్డీవోలు, తహసిల్దారులు ఆయా గ్రామాలలో పర్యటించాలన్నారు. డిప్యూటీ తహసిల్దార్లు ప్రతిరోజు తనిఖీ చేస్తూ అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. ఏమైనా పెద్ద సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఫేజ్-4 సర్వే త్వరితిగతన పూర్తి చేసి రైతుల రికార్డులను అందుబాటులోకి తేవాలని ఆయన ఆదేశించారు. రీ సర్వే కి సంబంధించి ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా సేకరించిన సమాచారం లో 83% అనుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, ఈ పి టి ఎస్ ఫైల్స్ అప్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని



జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ గూగుల్ మీట్లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు దాసిరాజు, ఖతిబ్ కౌసర్ భానో, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో అరెస్టైన విజయనగరం జిల్లా 9 మంది మత్స్యకారుల విడుదలకు తక్షణ చర్యలు

### - మంత్రి అచ్చెన్నాయుడు వినతితో వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు

### - కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం లేఖ



**అమరావతి చీఫ్ బ్యూరో, జనవరి 28: నంది పత్రిక** విజయనగరం జిల్లాకు చెందిన 9 మంది మత్స్యకారులను బంగ్లాదేశ్ నౌకాదళం అరెస్టు చేసిన ఘటనను రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, దీనిపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి లేఖ రాసి మత్స్యకారుల విడుదలకు అవసరమైన దౌత్య చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి మాట్లాడుతూ, విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌కు చెందిన మెకానైజ్డ్ ఫిషింగ్ బోట్ (రిజిస్ట్రేషన్ నెం. ×చీణాఝా-ఎ5-వీవీ-75) అక్టోబర్ 13, 2025న ఉదయం 4 గంటలకు లోతు సముద్ర చేపల వేటకు బయలుదేరిన సమయంలో, అందులో ఉన్న 9 మంది మత్స్యకారులు వాతావరణ పరిస్థితులు, సముద్ర ప్రవాహాల కారణంగా అనుకోకుండా అంతర్జాతీయ సరిహద్దులు దాటారని తెలిపారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ నౌకాదళం వారిని అరెస్టు చేసినట్లు వివరించారు. అక్టోబర్ 22, 2025న సమీప ప్రాంతంలో వేట చేస్తున్న మరో పడవ సిబ్బంది ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చిందని, అప్పట్లో పడవ డ్రైవర్ బంగ్లాదేశ్ నౌకాదళం తమను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపినట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగానే, మత్స్యకారుల కుటుంబాల పరిస్థితిని పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి వెంటనే స్పందించారని, కేంద్ర విదేశాంగ, హోంశాఖల ద్వారా బంగ్లాదేశ్ ప్రభుత్వంతో దౌత్య పరమైన చర్చలు జరిపి మత్స్యకారులు మరియు వారి పడవను సురక్షితంగా విడుదల చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారిని కోరుతూ లేఖ రాసినట్లు తెలిపారు. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 13 మంది, పశ్చిమ బెంగాల్‌లో 122 మంది బంగ్లాదేశ్ మత్స్యకారులు నిర్బంధంలో ఉన్నారని, పరస్పర విడుదల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఈ అంశాన్ని మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని సీఎం చంద్రబాబు కోరినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో అరెస్టయిన 9 మంది మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాయని పేర్కొన్న మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం వారి పక్షాన నిలబడి కేంద్రంతో నిరంతరం సమన్వయం చేస్తూ మత్స్యకారుల త్వరిత విడుదల కోసం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# తమ సొంత రాజకీయాన్నీ బలిజలందరికి ఆస్వాదించడం సరికాదు





**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 28, నంది పత్రిక** శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా బలిజలను అడ్డుపెట్టుకొని తమ సొంత రాజకీయ లబ్ధి కోసం జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య బలిజలందరికి కలిపి మాట్లాడడం సరికాదని తాలుకా బలిజ సంఘం నాయకులు ఖండించారు. బుధవారం స్థానిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ జయంతి ముసుగులో మైలేరి మల్లయ్య బలిజలను ఏకం చేసుకొని తన స్వలాభం కోసం వ్యక్తిగతంగా రాజకీయం చేయడం అనేది పద్ధతి కాదని, ఏదైనా ఉంటే అందరితో కూర్చొని మాట్లాడాలని అన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆయన భవనాలను నిర్మించుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదగాపూర్వకంగా కలవాలని అందర్నీ పిలిపించుకొని ఇలా తన సొంత రాజకీయం కోసం అందర్నీ వాడడం సబబు కాదని వారు హెచ్చరించారు. అలాగే మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అడ్డుకుంటున్నారంటూ ఆయన మాట్లాడారు. కానీ ఎమ్మెల్యే మాత్రం ఆరు మండలాలకు సంబంధించిన బలిజ సంఘం నాయకులు అందరూ ఒకటిగా ఆలోచించుకొని నా దగ్గరకు రండి కచ్చితంగా బలిజ సంఘం నాయకులకే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇస్తానని తెలిపారనీ అన్నారు. ఆళ్లగడ్డలో వర్గ రాజకీయాలే ఉన్నాయి కానీ కుల రాజకీయాలు లేవనీ మల్లయ్య అనవసరంగా కుల రాజకీయాలు తీసుకొని వచ్చి బలిజ సంఘం వారిని ఇబ్బంది పెట్టొద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు, రుద్రవరం మండల టీడీపీ నాయకులు సంజీరాయుడు, నరసాపురం టీడీపీ నాయకులు శ్రీను, దొర్నిపాడు మండల టీడీపీ నాయకులు సిద్ధి సత్యం సిరివెళ్ల టీడీపీ సీనియర్ నాయకులు రామ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచండి.

### కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 28 నంది పత్రిక** అన్న కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ముత్యాలరెడ్డి పల్లి వద్ద గల అన్న కాంటీన్ ను కమిషనర్ తనిఖీ చేశారు. ఎన్ని టోకెన్లు ఇచ్చారు, ఆహార పదార్థాలు రుచిగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆహార పదార్థాలను నాణ్యతతో, నిర్ణిత సమయంలో పంపిణీ చేయాలని తెలిపారు. శుభ్రమైన త్రాగునీరు అందించాలని అన్నారు. ఆహార పదార్థాలు వృధా చేయకుండా తగినంత మాత్రమే తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఒక్కొక్కరికి ఒక్కొక్క టోకెన్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, తదితరులు ఉన్నారు.

# బండ్ల గణేష్ సంకల్ప యాత్రకు సంఘీభావం ప్రకటించిన తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి



**నంది పత్రిక** : సినీ యాక్టర్ నిర్మాత చేపట్టిన సంకల్ప యాత్రకు ఆంధ్ర ప్రదేశ్ తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చిన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఆయన సంకల్పయాత్ర విజయవంతంగా కొనసాగాలని సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు సంజీవ కుమార్ రెడ్డి వెంట వచ్చి బండ్ల గణేష్ పాదయాత్రలో పాల్గొన్నారు పూలమాలలు వేసి బండ్ల గణేష్ ను సంజీవ్ కుమార్ రెడ్డి అభినందించారు.రాజకీయ యాత్ర కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆనాడు బెయిల్ మంజూరు అయితే తిరుమల వెంకన్న కొండకు పాదయాత్రగా చేరుకొని మొక్కులు తీర్చుకుంటానని అనుకున్నట్లు తెలిపారు ఇందులో భాగంగా ఎటువంటి అంతరాయం లేకుండా ఆరోగ్యంగా ఉంటూ విజయవంతంగా సంకల్పయాత్ర కొనసాగాలని సంజీవ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.షాద్‌నగర్ నుంచి తిరుమలకు 'సంకల్ప యాత్ర' ప్రారంభించిన బండ్ల గణేశ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ ఆశీస్సులతో సంకల్పయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు.ఈ అవకాశం ఇచ్చిన ఏడుకొండల స్వామికి, నా షాద్ నగర్ ప్రజలందరికీ ధన్యవాదాలు. సహాయ సహకారాలు అభిమానం ఆశీస్సులు ఉండాలని టిడిపి చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డిని కోరారు.

# యంగ్ ఇండియా యూత్ ఆధ్వర్యంలో 5వేల ఆర్థిక సహాయం.

**కేసముద్రం, జనవరి 28(నంది పత్రిక):** కల్వల గ్రామంలోని యంగ్ ఇండియా యూత్ ఆధ్వర్యంలో బుధవారం కల్వల గ్రామంలోని మర్రి వాడకు చెందిన గుండెల ఉపేందర్ తండ్రి గుండెల రాములు ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డొనికెని యుగంధర్, సెకండ్ వార్డ్ సభ్యులు లింగాల పిచ్చయ్య, యూత్ సభ్యులు శ్రీకాంత్, సుమన్, సామల శ్రీనివాస్, లోకేష్, నీలం శ్రీకాంత్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయండి.

## ఇంచార్జీ అధికారులు వార్డుల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించండి. కమిషనర్ ఎన్. మౌర్య.

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 28 నంది పత్రిక** నగరంలోని అన్ని మురుగునీటి కాలువల్లో చెత్త చెదారం పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఆయా వార్డుల ఇంచార్జి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సిబ్బందిని ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారం వేదికలో వచ్చిన వినతుల పరిష్కారంలో భాగంగా 18 వ వార్డులోని మారుతినగర్,న్యూ మారుతి నగర్, అమరావతి నగర్ తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి పరసారత్నం, అధికారులతో కమిషనర్ పర్యటించారు. ఏమ్మా మీ ఇంటికి చెత్త వాహనం వస్తోందా? మురుగునీటి కాలువలు శుభ్రం చేస్తున్నారా? దుకాణాల్లో ప్లాస్టిక్ వినియోగిస్తున్నారా అని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మురుగునీటి కాలువల్లో ప్రజలు చెత్త వేయరాదని తెలిపారు. కాలువల్లో చెత్త వేయడం వలన పేరుకుపోయి నీరు రోడ్లపైకి వచ్చి అపరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లోని మురుగు నీటి కాలువల్లో చెత్త చెదారం పెట్టుకుపోకుండా శుభ్రం చేయాలని తెలిపారు. రోడ్లపైన ఏర్పడిన గుంతలను పూడ్చాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన సి.సి. రోడ్లు, డ్రైనేజీ కాలువల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను సూచించారు. దోమలు ప్రబలకుండా ప్రతి రోజు ఫాగింగ్ చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లు మహేష్, మధు, శిల్ప, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.





## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.పి తిరుపతిరావు.



**కేసముద్రం, జనవరి 28(నంది పత్రిక):** మున్సిపల్ ఎన్నికలకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా అధికారులు బుధవారం నుండి నామినేషన్ స్వీకరించుటకు ఏర్పాట్లు చేశారు. నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీలోని 16 వార్డులకు మొదటిరోజు ఒక్క నామినేషన్ కూడా రాలేదు. నామినేషన్ కేంద్రాలను ఉదయం డిఎస్పి తిరుపతిరావు, ఎస్సై క్రాంతి కిరణ్ తో కలిసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మున్సిపల్ కమిషనర్ టి శ్రీనివాసరావుతో చర్చించారు. నామినేషన్లకు మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో మొదటి రోజు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు సమర్పించాల్సిన సర్టిఫికెట్ల ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు. నామినేషన్ల స్వీకరణకు మొత్తం ఎనిమిది కౌంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు దిశా నిర్దేశం.



**కేసముద్రం, జనవరి 28(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులతో మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కేసముద్రం మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్, బిఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వై.సతీష్ రెడ్డి, మాజీ ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నామినేషన్ దాఖలు చేయు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అభ్యర్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మర్రి రంగారావు, రావుల రవిచందర్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు హరి నాయక్, కొమ్మాలు, పట్టణ అధ్యక్షులు వీరు నాయక్, సట్ల వెంకన్న, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఆగే వెంకన్న, మహేందర్, కేసముద్రం మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవు మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి.

**డోర్ టు డోర్ చెత్త సేకరణ ప్రతి రోజు జరగాలి.**

**అన్న క్యాంటీన్, ఎస్సీ హాస్టల్స్ ను తనిఖీ,పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్.**




**నందికొట్కూరు జనవరి 28( నంది పత్రిక )** పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని, డోర్ టు డోర్ చెత్త సేకరణ పనులు క్రమం తప్పకుండా జరగాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, అన్న క్యాంటీన్, హాస్టల్ నందు క్రమం తప్పకుండా మెనూ పాటించాలని ఆయా విభాగాల పర్యవేక్షకులకు మరియు శానిటేషన్ సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి సూచించారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలో శానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి పగిడాల రోడ్డు, ఆత్మకూరు రోడ్డు, పటేల్ సెంటర్ ఆయా వీధుల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అంతేకాకుండా సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కన్నుతున్న సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు .మరియు అన్న క్యాంటీన్ సందర్శించి తనికి చేపట్టారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలని అన్న క్యాంటీన్ సిబ్బందికి, హాస్టల్ సిబ్బందికి ఆయన సూచిస్తూ మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## 43వ సీనియర్ నేషనల్ రోయింగ్ ఛాంపియన్‌షిప్‌కు నల్లగొండ హేమంత్ ఎంపిక.



**కేసముద్రం, జనవరి 28(నంది పత్రిక):** ఈ నెల 28 నుండి 31 వరకు పూణేలో నిర్వహించనున్న 43వ సీనియర్ నేషనల్ రోయింగ్ ఛాంపియన్‌షిప్ కు కేసముద్రం మండలానికి చెందిన నల్లగొండ హేమంత్ ఎంపికయ్యాడని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. హేమంత్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని లయోలా కాలేజ్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. గతంలో కూడా తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచాడని తెలిపారు. హేమంత్ ఎంపిక పట్ల లయోలా కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి, తెలంగాణ పిఈటి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎస్ సోమేశ్వర్ రావు, బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, ఇతర సీనియర్ క్రీడాకారులు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ తోట మోహన్ రావు అభినందనలు తెలిపారు.

## సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

**మంత్రులు సవిత, డోల బాలవీరాంజనేయుల స్వామి, ఫరూక్ భేటీ**

**హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చ**

**నాణ్యమైన భోజనం, ఆరోగ్య భద్రతతో కూడిన విద్యే లక్ష్యం**

**ప్రత్యేక బృందాలతో హాస్టళ్ల నిరంతర పర్యవేక్షణ : మంత్రి సవిత**



**అమరావతి. జనవరి 28 . (నంది పత్రిక ):**: రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మెనూ అమలు, హాస్టళ్లలో పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య భద్రతతో పాటు సాంకేతిక విద్య పకడ్బందీగా అందించేలా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం భేటీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారంతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు, కాస్మొటిక్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల కడుపు నింపేలా సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు, వార్డెన్లకు, ఇతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ పెట్టామన్నారు. హాస్టళ్లలో రుచికరమై భోజనం తయారీకి కుక్, కమాటీ పోస్టులు భర్తీ చేశామన్నారు. త్వరలో బీసీ హాస్టళ్లలో పారిశుద్ధ్యం అమలు కోసం సిబ్బందిని నియమించనున్నామన్నారు. సాంకేతి విద్య కోసం గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హాస్టళ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు కూడా అందజేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీకి ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ బృందాలు తరుచూ హాస్టళ్లను సందర్శించి, పనితీరు మెరుగుకు కృషి చేస్తాయని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయా సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**-ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చేది కూటమి ప్రభుత్వం**

**-డైరీ ఆవిష్కరణలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి: జనవరి 28 . (నంది పత్రిక ):** ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎలక్ట్రిసిటీ ముస్లిం అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ 2026 ను అమరావతిలోని సచివాలయంలో సహచర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో కలిసి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ఉద్యోగ సంఘం నేతలు తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నింటినీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చేది కూటమి ప్రభుత్వమేనని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముస్లిం, ఇతర మైనారిటీ వర్గాల అభివృద్ధి, అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు.అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ.. మైనార్టీ సంక్షేమ బోర్డును మొదటిసారి ఏర్పాటు చేసింది తెలుగు దేశం ప్రభుత్వమే అన్నారు. అదే విధంగా ముస్లింలకు, ఇతర మైనారిటీలకు కూటమి ప్రభుత్వంలోనే రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడో పోతుందో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న సంస్కరణలతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కడపలో జరిగిన ఇస్తమా వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం రూ. 1.25 కోట్లు విడుదల చేసిందని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటన ఒక్కటి కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## నంది దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏడిఏ గిరీష్.





**నందికొట్కూరు జనవరి 28(నంది పత్రిక)** సమాజానికి నిత్యం విజ్ఞానం, మరియు విశ్లేషణలను అందిస్తూ, ప్రజలలో చైతన్యాన్ని పెంచడంలో,స్థానిక, జాతీయ మరియు అంతర్జాతీయ పరిణామాలను తెలియజేస్తూ, విద్యార్థుల విజ్ఞానానికి, భాషా నైపుణ్యాల పెంపునకు, బాధ్యతాయుత సమాచార మార్పిడికి దిన పత్రిక లు ప్రధాన వేదికలనీ "నంది దినపత్రిక" స్థాపించిన అనతి కాలంలోనే ప్రజల సమస్యలపై ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ, ప్రభుత్వమునకు ప్రజలకు మధ్య వారధి గా అక్షరంమే ఆయుధం గా సమాజ హితమే తమ ధ్యేయంగా ముందుకెళ్తూ ప్రజా అభిమానం పొందుతున్న దినపత్రిక నంది పత్రిక అని మరింత దిన దినా అభివృద్ధి సాధించి ప్రజలకు మరింత చేరువ కావాలని అర్బన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ డి ఏ గిరీష్ లు ఆకాంక్షించారు. బుధవారం నందికొట్కూరు అర్బన్ పోలీస్ కార్యాలయంలో సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అదేవిదంగా వ్యవసాయ కార్యాలయం లో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ.డి.ఏ గిరీష్, మండల వ్యవసాయ అధికారి షెక్షవలి, హౌసింగ్ మండల ఏఈ అరుణ్ కుమార్ లు నంది దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో అక్షరమే ఆయుధంగా మలుచుకొని ప్రజల్లో చైతన్యం నింపుతూ దినపత్రిక రూపంలో అందిస్తున్న నంది దినపత్రిక సేవలను అభినందించారు.



## ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 28 నంది పత్రిక** పట్టణంలోని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు మంగళవారం నాడు గ్రీవెన్స్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొని అర్జీలను స్వీకరించారు. మండల పరిధిలోని ప్రజల నుండి నూరు పైగా అర్జీలను స్వీకరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా ఎక్కువ భాగం ఇల్లు వృద్ధాప్య పెన్షన్ వికలాంగుల పెన్షన్ పెంపు రెవెన్యూ సమస్యలు సిసి రోడ్లు డ్రైనేజ్ వంటి సమస్యలు తమ దృష్టికి రావడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.ప్రజలిచ్చిన అర్జీలను సంబంధించి ప్రజలు ఇచ్చిన అర్జీలకు సంబంధించి అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యలను త్వరగా పూర్తిచేయాలని అధికారులు ఆదేశించినట్లు మండలంలో ఏ సమస్యలు లేకుండా ప్రతి ఒక సమస్యను పరిష్కరించి ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా సోమవారం నాడు చెప్పినట్లు రుద్రవరం చాగలమరి ఆళ్లగడ్డ ప్రాంతాలలో కాపు భవనకు సంబంధించి అర్జీ పెట్టుకోవడం జరిగింది కచ్చితంగా భవనాలకు సంబంధించి అధికారులతో మాట్లాడే తక్షణమే కాపు భవనాలు కట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

## మహానంది క్షేత్రానికి విరాళం



**మహానంది, జనవరి 28 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి,గో సంరక్షణకు భక్తుడు విరాళం అందజేసినట్లు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈవో మాట్లాడుతూ..గడివేముల మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన కె.సత్యనారాయణ శెట్టి శ్రీ మహానందీశ్వర స్వామివారి నిత్యాన్నదానానికి రూ. 1,00,000, గో సంరక్షణ నిధికి రూ. 50,0000 విరాళంగా అందజేసినట్లు తెలిపారు.దాతను అభినందించి,స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి,అన్నదాన బాండు,ప్రసాదాలు అందజేశారు.

## కాశ్మీర్‌లో భారీగా కురుస్తున్న మంచు

జమ్మూకశ్మీర్‌లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గండేర్‌బల్ జిల్లాలోని సోనామార్గ్‌లో మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగింది. పలు ఇళ్లు, రిసార్ట్‌లు, వాహనాలను మంచు కప్పేసింది. ఘటన తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రెస్క్యూ సిబ్బంది, స్థానిక అధికారులు అక్కడికి చేరుకొని.. సహాయక చర్యలు ప్రారంభించారు.

# బహిరంగ వేలాల ద్వారా పెరిగిన మహానందీశ్వరుని ఆదాయం



**మహానంది, జనవరి 28 (నంది పత్రిక ):-** మహానంది దేవస్థానంలో పోచా విశ్రాంతి భవనంలో జరిగిన వివిధ బహిరంగ వేలాల ద్వారా మహానంది దేవస్థానానికి రూ40,57,305 ఆదాయం అదనంగా వచ్చినట్లు ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ బుధవారం 11 విభాగాలకు సంబంధించి సీల్డ్ టెండర్తో పాటు బహిరంగ వేలాలు నిర్వహించారు. ఉభయ టోల్గేట్ ల నిర్వహణకు అత్యధికంగా మసీదుపురం గ్రామానికి చెందిన ఎద్దుల నరసింహులు అనే పాట దారుడు సీల్డ్ టెండర్లు 1 కోటి 91లక్ష 7 రూపాయలకు దక్కించుకున్నారు. పచ్చి కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు మహానందికి చెందిన మహేశ్వరయ్య సీల్డ్ టెండర్ రూ.19,20,999,సెల్ పాయింట్ క్లాక్ రూమ్ నిర్వహణ లైసెన్సుకు సీల్డ్ టెండర్లు గోస్పాడు కు చెందిన మహేష్ బాబు 29,00,500,మరియు భక్తులు పాదరక్షలు భద్రపరుచుటకు బహిరంగ వేలం పాటలో 11,50,000, సాంప్రదాయ దుస్తులు విక్రయించుకొనుటకు సీల్డ్ టెండర్లు మహానందికి చెందిన హరినాథ్ బాబు 12,06,000, భక్తుల సమర్పించిన తలనీలాలు పోగు చేసుకొనుటకు బహిరంగ వేలంలో చీమకుర్తికి చెందిన యాదగిరి రూ.8.10,000, నవగ్రహముల వద్ద దీపారాధన సామాగ్రికి బహిరంగ వేలంలో మహానందికి చెందిన రాజలింగేశ్వరయ్య 43,50,000, భక్తులు వాహన పూజలు జరిపించు లైసెన్సు సీల్డ్ టెండర్ వద్దేమానుకు చెందిన చక్రపాణి 4,09,900, మహాశివరాత్రికి టిటిడి కళ్యాణమండపం లోని ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుకు బుక్కాపురం కు చెందిన కృష్ణ 5,18,000, షాపింగ్ కాంప్లెక్స్ మీడియం షాపుల నిర్వహణకు,అభిషేక పూజ సామాగ్రి, కొబ్బరికాయలు అమ్ముకొని లైసెన్సుకు పాటదారులు ఎవరు పాల్గొనందున వాయిదా వేయడమైనదని ఈవో తెలిపారు.దీనితో 3 కోట్లా 23 లక్షల,69 వేల 406 రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు.గతం కంటే ఈ ఏడాది ఆదాయం పెరిగినట్లు తెలిపారు.వేలాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి,బండిఆత్మకూరు ఎస్ ఐ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి,నీలకంటేశ్వర రాజు,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య,నాగభూషణం, రామశివ,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణుడు భారతావని మహాత్మ్యాన్ని వివరించిన ఉపదేశం.



**మంత్రాలయం జనవరి28 (నందిదినపత్రిక ప్రతినిధి)** శ్రీకృష్ణుడు భారతావని మహాత్మ్యాన్ని వివరించిన ఉపదేశం.యమునా తీరాన సాయంకాలవేళ. పచ్చటి ప్రకృతి, మృదువైన గాలిలో మురళీ మాధుర్యం కలిసి పోతూఉంది. కృష్ణుడు తనచుట్టూ కూర్చున్న భక్తులు, యువకులు, వృద్ధులను చూసి చిరునవ్వుతో మాట్లాడడం మొదలు పెట్టాడు. భక్తులారా ఈభూమిని భారతావని అంటారు. ఇది కేవలం భూమి ముక్క కాదు. ఇది తపస్సు చేసిన ఋషుల ఊపిరి,త్యాగం చేసిన వీరుల రక్తం,ధర్మం నడిచిన అడుగుల ముద్ర. భక్తులందరూ నిశ్శబ్దంగా వింటూ ఉన్నారు.కృష్ణుడు కొనసాగించాడు.ఈదేశంలో జన్మించడం పూర్వజన్మ పుణ్యం. ఎక్కడైతే తల్లి,తండ్రిని దేవతలుగా చూస్తారో,ఎక్కడైతే అతిథిని దేవుడిగా గౌరవిస్తారో, ఎక్కడైతే ధర్మం కోసం ప్రాణాలు ఇచ్చారో,అది భారతావని. అర్జునుడు అడిగాడు.ప్రభూదేశం పట్ల మనం ఎలా ఉండాలి?కృష్ణుడు మృదువుగా సమాధానం ఇచ్చాడు దేశభక్తి అంటే కేవలం నినాదాలు కాదు అర్జునా,

**దేశాన్ని ప్రేమించడం అంటే**

**నిజాయితీగా పనిచేయడం** ఇతరుల హక్కులను గౌరవించడం ధర్మాన్ని వదలకపోవడం దేశ సంపదను కాపాడటం సంస్కృతిని నిలబెట్టడం, యుద్ధంలో శత్రువుతో పోరాడటం వీరత్వం. కానీ శాంతిలో ధర్మంతో జీవించడం ఇంకా గొప్ప వీరత్వం. అతను భూమిని చేతితో తాకుతూ అన్నాడు, ఈమట్టిలో రైతు చెమట ఉంది, సైనికుడి త్యాగం ఉంది, తల్లుల ప్రార్థనలు ఉన్నాయి. అందుకే ఈమట్టిని తల్లిగా పిలుస్తారు. భక్తుల కళ్లలో భావోద్వేగం ఉప్పొంగింది.కృష్ణుడు చివరగా ఇలా చెప్పాడు. భారతావనిని ప్రేమించాలంటే ద్వేషం అవసరం లేదు.ఇతరులను కించపరచాల్సిన అవసరం లేదు.మనకర్తవ్యం సరిగాచేస్తే అదే దేశానికి చేసే గొప్ప సేవ. మురళీ స్వరం తిరిగి వినిపించింది. ఆస్వరంలో దేశభక్తి, ధర్మం, ఆధ్యాత్మికత కలసి ప్రవహించాయి.

**మాంచిమాట ఉపదేశవాక్యం.**దేశంకోసం ప్రాణం ఇవ్వడం గొప్పది,కానీ దేశంకోసం ప్రతి రోజు ధర్మంగా జీవించడం ఇంకా గొప్పది.యమునా తీరాన సాయంకాల వేళ. పచ్చటి ప్రకృతి,మృదువైన గాలిలో మురళీ మాధుర్యం కలిసిపోతూ ఉంది. కృష్ణుడు తనచుట్టూ కూర్చున్న భక్తులు, యువకులు, వృద్ధులను చూసిచిరు నవ్వుతో మాట్లాడడం మొదలుపెట్టాడు. భక్తులారా ఈభూమిని భారతావని అంటారు. ఇది కేవలం భూమిముక్క కాదు. ఇది తపస్సు చేసిన ఋషుల ఊపిరి,త్యాగం చేసిన వీరుల రక్తం,ధర్మం నడిచిన అడుగుల ముద్ర. భక్తులందరూ నిశ్శబ్దంగా వింటున్నారు. కృష్ణుడు కొనసాగించాడు. ఈదేశంలో జన్మించడం పూర్వజన్మ పుణ్యం.ఎక్కడైతే తల్లి తండ్రిని దేవతలుగా చూస్తారో, ఎక్కడైతే అతిథిని దేవుడిగా గౌరవిస్తారో,ఎక్కడైతే ధర్మం కోసం ప్రాణాలు ఇచ్చారోఅదిభారతావని.అర్జునుడు అడిగాడు ప్రభూ,దేశం పట్ల మనం ఎలా ఉండాలి? కృష్ణుడు మృదువుగా సమాధానం ఇచ్చాడు,దేశభక్తి అంటే కేవలం నినాదాలు కాదు అర్జునా. దేశాన్ని ప్రేమించడం అంటే నిజాయితీగా పనిచేయడంఇతరుల హక్కులను గౌరవించడం. ధర్మాన్ని వదలకపోవడం దేశ సంపదను కాపాడటం సంస్కృతిని నిలబెట్టడం యుద్ధంలో శత్రువుతో పోరాడటం వీరత్వం. కానీ శాంతిలో ధర్మంతో జీవించడం ఇంకా గొప్ప వీరత్వం.అతను భూమిని చేతితో తాకుతూ అన్నాడు.ఈమట్టిలో రైతు చెమట ఉంది, సైనికుడి త్యాగం ఉంది, తల్లుల ప్రార్థనలు ఉన్నాయి.అందుకే ఈమట్టిని తల్లిగా పిలుస్తారు. భక్తులకళ్లలో భావోద్వేగం ఉప్పొంగింది. కృష్ణుడు చివరగా ఇలా చెప్పాడు. భారత అవనిని ప్రేమించాలంటే ద్వేషం అవసరం లేదు.ఇతరులను కించపరచాల్సిన అవసరం లేదు. మన కర్తవ్యం సరిగా చేస్తే అదే దేశానికి చేసే గొప్ప సేవ. మురళీ స్వరం మళ్లీ వినిపించింది. ఆస్వరంలో దేశభక్తి, ధర్మం, ఆధ్యాత్మికత కలసి ప్రవహించాయి. మాంచిమాట (ఉపదేశ వాక్యం) దేశంకోసం ప్రాణం ఇవ్వడం గొప్పది, కానీ దేశంకోసం ప్రతిరోజు ధర్మంగా జీవించడం ఇంకా గొప్పది.

# ప్రేమలో భావోద్వేగ భద్రత: ఇద్దరి బాధ్యత.



**మంత్రాలయం జనవరి28 (నందిదిన పత్రిక ప్రతినిధి)** ప్రేమలో భావోద్వేగభద్రత ఇద్దరి బాధ్యత.నిజమైన అనురాగ బంధంలో భావోద్వేగ భద్రత అనేది కేవలం స్త్రీలకు మాత్రమే అవసరమైనది కాదు, పురుషులకు కూడా అది ప్రాణవాయువు లాంటిది. నిజమైన ప్రేమ ఎప్పుడూ ఏకపక్షంగా ఉండదు.ఒకరి హృదయాన్ని కాపాడుతూ మరొకరి వేదనను విస్మరించడం ప్రేమ అనిపించుకోదు. ఒకబంధం చిగురించాలన్నా, వికసించాలన్నా, ఇద్దరి మనసులు ఏభయం లేకుండా, ఏసంకోచం లేకుండా స్వేచ్ఛగా పలకరించుకోవాలి.మనసు విప్పే స్వేచ్ఛ,స్త్రీలు భద్రతను కోరుకుంటారని మనం తరచూ మాట్లాడు కుంటూ ఉంటాం, అది నిజమే. కానీ పురుషులకు కూడా తమ ముసుగులను తొలగించి, మనసులోని సున్నితత్వాన్ని పంచుకునే ఒక స్వచ్ఛమైన ఆశ్రయం అవసరం. ఒక పురుషుడు నిరంతరం విమర్శలకు గురవుతూ, తీర్పులకు భయపడుతూ ఉంటే తన హృదయాన్ని పూర్తిగా తెరవలేడు. తనను తాను కాపాడుకునే డిఫెన్స్ మోడ్ లో ఉండే వ్యక్తి, ప్రేమను పరిపూర్ణంగా పంచలేడు. శృంగారం ఒకకావ్యం.గౌరవం ఒక మధురమైన కానుక పరిణతి చెందిన స్త్రీకి ఒక విషయం బాగా తెలుసు. ప్రేమ ఒత్తిడిలో కాదు, ప్రశాంతతలో పెరుగుతుందని. ఆమె తన పురుషుడికి ఇచ్చే గొప్ప కానుక అధికారం కాదు, అపారమైన గౌరవం. ఈగౌరవం అంటే కేవలం తలవంచడం కాదు, అతని వ్యక్తిత్వాన్ని గుర్తించడం, అతని కృషిని అభి నందించడం.శృంగారం ఒకకావ్యం.నువ్వు నాకు గౌరవప్రదమైన వ్యక్తివి అని ఒక స్త్రీ ఇచ్చే భరోసా, పురుషుడి హృదయాన్ని మెత్తబరుస్తుంది. అతనిలోని రక్షణ కవచాలు తొలగిపోయి, తన తోడును కాపాడు కోవాలనే తపన రెట్టింపు అవుతుంది. యుద్ధభూమి కాదు, ఒక ప్రశాంత నిలయం ఆరోగ్యకరమైన బంధంలో ఎత్తుగడలు, మాటల తూటాలు, ఒకరిని ఒకరు తక్కువ చేసుకునే ప్రవర్తనలు ఉండకూడదు. ఇవి ప్రేమ అనే అమృతాన్ని విషతుల్యం చేస్తాయి. ప్రేమ అనేది ఒక యుద్ధభూమిలా కాకుండా, అలసిపోయిన మనసుకు సేదతీర్చే ఒక ప్రశాంత నిలయంలా ఉండాలి. శృంగారంఒకకావ్యంతప్పులను సరిదిద్దేటప్పుడు కూడా కరుణ ఉండాలి, హద్దులు గీసేటప్పుడు కూడా గౌరవం ఉండాలి. ఇద్దరూ ఒకరిహృదయాలను ఒకరుకాపాడుకున్నప్పుడు, ఆబంధం కేవలం శారీరక ఆకర్షణగా మిగిలిపోదు. అది ఒక పవిత్రమైన అనుబంధంగా మారుతుంది.ఎక్కడైతే పురుషుడు సురక్షితంగా భావిస్తాడో అక్కడ అతను మరింత బహిరంగంగా ప్రేమిస్తాడు. ఎక్కడైతే స్త్రీ భద్రతను పొందుతుందో, అక్కడ ఆమె మరింత స్వేచ్ఛగా తాను అనురాగాన్ని కురిపిస్తుంది. ఇద్దరి హృదయాలూ సురక్షితంగా ఉన్నప్పుడు, ప్రేమ అనేది ఒక పనిలా కాకుండా, ఒక జీవన మాధుర్యంలా మారుతుంది.

## గురుపత్ని తారతో చంద్రుడిఅక్రమ సంబంధం...?



**మంత్రాలయం జనవరి28 (నందిదినపత్రిక ప్రతినిధి)** గురుపత్ని తారతో అక్రమ సంబంధం పెట్టుకున్న చంద్రుడికి ఏశాపంతగలలేదు. అదే గురుపుత్రి దేవయాని ప్రేమతప్పు అని నిరాకరించిన కచుడు శాప గ్రస్తుడయ్యాడు, ఇదన్యాయం కాదా? శాపం తగలలేదని ఎవరు ఎప్పుడు ఎక్కడ చెప్పారు.చిన్న తప్పుచేస్తే అమ్మవారికే తప్పదు ప్రాయశ్చిత్తం. చంద్రుడెంత?. ఎవరికీ మినహాయింపులు ఉండవు. ప్రాయశ్చిత్తం జీవులకే కాదు, దేవతలకు కూడా తప్పదు. పార్వతీదేవి సరదాగా శివుడి కళ్ళు మూశారు క్షణమే. శివుడు సోమసూర్యాగ్ని లోచనుడు సూర్యుడు, చంద్రుడు, అగ్ని ఆయన కనులు. కళ్ళుమూస్తే పరిస్థితి ఏమిటి. వారికి క్షణమే, చిన్న సమయం. కాని ఆసమయం మనకు కొన్ని వందల వేలసంవత్సరాలు. సృష్టి అంతా ఒకు దుపుకు లోనయింది. శివుడు ఆగ్రహంతో పోయి తపస్సు చేసుకుని ప్రక్షాళన చేసుకో అని పార్వతిని కోప్పడ్డారు.పార్వతి కాంచీపురంలో తపస్సుచేసి కామాక్షీదేవి అయింది. తపస్సు చేస్తూన్నా వదిలేరాస్వామి,లేదు భయంకరమైన నీటిప్రవాహాన్ని పంపారు. ఆవిడ దుర్గని పంపి ఔపాసన పట్టించేసింది తెలియక. వెంటనే ఇంకా ఉధృతంగా ప్రవాహం వచ్చింది. అప్పుడు తెలుసుకుంది, అది శివుడి ఆగ్రహం అని, వెంటనే శివలింగాన్ని కౌగిలించుకుని కంప,కంప ( రక్షించండి ) అంది. ఆప్రవాహమే కంపానది అయ్యింది. పార్వతీదేవి తరువాత ఏమి చేయాలి అని అడిగారు శివుణ్ణి. అరుణాచలం వెళ్ళి గౌతమ మహర్షిని కలవమని అన్నారు. అమ్మవారు మహర్షికి శిష్యురాలయి ఆయన చెప్పిన అద్భుతమయిన అరుణాచల వైభవం విని పాప ప్రక్షాళన చేసుకుని స్వామిని చేరారు. ధర్మాన్ని విస్మరిస్తే మెత్తగా ఉండవు శిక్షలు.

## సరికొత్త ఆధార్ యాప్ లాంచ్

## సరళంగా,సురక్షితంగా ఉండేలా చర్యలు

కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆధార్ యాప్‌ను లాంచ్ చేసింది. దేశ డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో దీనిని తీసుకొచ్చింది. ఈ కొత్త యాప్‌తో ఆధార్ సర్వీసులు మరింత సరళంగా, సురక్షితంగా, యూజర్ ఫ్రెండ్లీగా మారనున్నాయి. బుధవారం దిల్లీలో డాక్టర్.అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ యాప్‌ను జాతికి అంకితం చేశారు. 2009లో ఇదే రోజున అంటే జనవరి 28న ఆధార్‌ను లాంచ్ చేశారు ఈ యాప్ ద్వారా వెంటనే ఆధార్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు. చిరునామా, మొబైల్‌నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే సౌలభ్యం ఉంది. ఆధార్ కాంటాక్ట్ కార్డ్ ద్వారా అత్యంత గోప్యంగా కాంటాక్ట్ వివరాలను పంచుకోవచ్చు. ఎవరికైనా షేర్ చేసినప్పుడు మొత్తం వివరాలు కాకుండా అవసరమైనవి మాత్రమే కనిపించేలా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎలాంటి సంక్లిష్టత లేకుండా యూజర్లకు అందుబాటులోకి సేవలు ఈ యాప్ ద్వారా ఐదుగురి వరకు ప్రొ÷ల్ వివరాలు క్రియేట్ చేసుకోవచ్చు.

## చైనాలో పెళ్లిళ్లకు దూరం..

చైనా తీవ్ర జనాభా సంక్షోభంలో కూరుకుపోతోంది. దేశంలో జననాల రేటును పెంచేందుకు, యువతను పిల్లల్ని కనేలా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం కనిపించడం లేదు. గతేడాది దేశంలో జననాల సంఖ్య చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోవడమే ఇందుకు నిదర్శనం. ఈ పరిణామం చైనా ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తుపై తీవ్రమైన ఆందోళనలను రేకెత్తిస్తోంది. తాజా అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది చైనాలో కేవలం 7.92 మిలియన్ల జననాలు మాత్రమే నమోదయ్యాయి. అంతకుముందు ఏడాదితో (9.54 మిలియన్లు) పోలిస్తే ఇది 17 శాతం తక్కువ. 1949 తర్వాత ఇంత తక్కువ జననాలు నమోదు కావడం ఇదే తొలిసారి.

## జనాల గూడెం దళితులకు అండగా మాల మహానాడు నాయకులు.



**నందికొట్కూరు జనవరి 28( నంది పత్రిక)** జీవన వృత్తిగా కృష్ణన్నదిపై బోటు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న దళితులపై అగ్రవర్ణాల దాడులు వారు పెట్టిన అక్రమ కేసుల వల్ల దళిత కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు గురయ్యాయని కనీసం బెయిల్ తెచ్చుకోలేని స్థితిలో ఉన్న పరిస్థితి లో ఉన్నామని కన్నీటి పర్యంతమయ్యారని, వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని, దళితులపై దాడులు సహించేదే లేదని పివి రావు మాల మహానాడు నియోజవర్గ అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ హెచ్చరించారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలో సబ్ జైల్ నందు ఉన్న జనాల గూడెం దళితుల ను పివి రావు మాల మహానాడు నాయకులు అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్, బండారు శ్రీనివాసులు, మధు, ఆరే రాజు, మల్ రెడ్డి రవికుమార్ తదితరులు సందర్శించి పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనాలు గూడెంలో ఎలాంటి వసతులకు నోచుకోలేక జీవనం కొనసాగిస్తున్న దళితులు జీవనాధారం కోసం ఇంజన్ బోట్ లు కలిగి ఉండి ప్రయాణికులను అవతలికి ఇవతలకు దాటించి కుటుంబ పోషణ చేసుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి దళితుల పట్ల, అగ్రవర్ణాల వారు అడ్డుకొని, దాడి చేయడమే కాకుండా అక్రమ కేసులు పెట్టించడం జరిగిందన్నారు. ఇలాంటి దుర్మార్గమైన సంఘటన చాలా బాధాకరమని, వారికి మాల మహానాడు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, దళితులపై దాడులు, అక్రమ కేసులను సహించేది లేదని వారు హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని వారికి భరోసా ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చెరుకు నడిపెన్న, బంధువులు రామేశ్వర్, పెరుమళ్ల కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ రెడ్డయ్య మఠం వీధిలో నూతన సిమెంట్‌కాంక్రీట్ రోడ్డు పనులకు సన్నాహాలు



**బద్వేల్ జనవరి 28 (నంది పత్రిక):**బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని రెడ్డయ్య మఠం వీధిలో నూతనంగా సిమెంట్ మరియు కాంక్రీట్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ఈరోజు మున్సిపల్ కమిషనర్ మరియు పట్టణ ప్రణాళిక అధికారులు ఫీల్డ్ విజిట్ నిర్వహించారు.రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఆక్రమిత ప్రహరీ గోడలు మరియు స్టెప్స్‌ను తొలగించే చర్యలు చేపట్టారు. అభివృద్ధి పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, పట్టణ ప్రణాళిక అధికారులు, బద్వేల్ పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి గారు, పోలీస్ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ రోడ్డు పనులతో స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభం కానున్నాయని అధికారులు తెలిపారు.



## సబ్ జైలను ఆకస్మిత తనిఖీ చేసిన జడ్జిలు.





**నందికొట్కూరు జనవరి 28( నంది పత్రిక )** నందికొట్కూరు పట్టణంలోని సబ్ జైలను బుధవారం జడ్జిలు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శులు సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి, నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఏ శోభ రాణి, జూనియర్ సివిల్ జడ్జి వి దివ్య లు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి సబ్ జైల్ నందు ముద్దాయిలతో ముఖాముఖి కార్యక్రమం లో కారాగారం నందు వసతులు, భోజన సదుపాయం, వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన న్యాయ సేవలపై వారికి వివరించారు. ఆర్థిక స్తోమత లేని ముద్దాయిలకు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని, లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని ఆయన సూచించారు. అదేవిధంగా ఉచిత న్యాయ సేవలు కొరకు న్యాయవాది ద్వారానే కాకుండా, ఆన్లైన్ హెల్ప్ నంబర్ 15100 ద్వారా కూడా ఫిర్యాదు చేసుకొని న్యాయ సేవలు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జైల్ ఇంచార్జ్ అధికారి చంద్రశేఖర్, ఉచిత న్యాయవాది ఎస్ మద్దయ్య, వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com